విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందిరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :18 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శుక్రవారం 12 జూన్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool





## చంద్రబాబే పోలీస్.. చంద్రబాబే లాయర్

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్
- మెగా డీఎస్సీ స్కామ్‌పై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్
- డీఎస్సీ మాత్రమే కాదు, ఏ పరీక్షకైనా పేపర్ తయారీ, ప్రశ్నలు అప్‌లోడ్ చేయడం, డిజిటల్ నిర్వహణ ఇవన్నీకూడా అత్యంత గోప్యంగా జరగాలి
- కానీ ఈ ప్రభుత్వంలో ఆ రహస్య ప్రక్రియకు పూర్తిగా తూట్లు పొడిచారు.
- డీఎస్సీ పరీక్షల్లో పారదర్శకతను దెబ్బతీసింది,

# కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ

- ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీతో విద్యార్థులకు భవిష్యత్తు నైపుణ్యాలు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు
- పేదరిక నిర్మూళన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్



**ఢిల్లీ**

ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో గురువారం జరుగుతున్న నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర ఏ2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు. పేదరిక నిర్మూళన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్ ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో ఏపీ పారదర్శక విధానాల వల్ల రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులని ఆకర్షించామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 'అవేర్' వంటి ప్రిడిక్టివ్ టూల్స్‌తో ఏపీలో సాంకేతిక పాలన కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పెట్టుబడుల కోసం


వివరాలు 2లో..



## మధ్యవర్తిత్వం నాకు చాలా ఇష్టమైన విషయం

- న్యాయ వ్యవస్థలో మధ్యవర్తిత్వం గురించి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- మధ్యవర్తిత్వం తనకు చాలా ఇష్టమైన విషయమని వెల్లడి
- దేశంలోని ప్రతి పట్టణం, వీధిలో ప్రజలకు మధ్యవర్తిత్వం అంటే ఏమిటో తెలుసన్న సీజేఐ

## ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నా అభివృద్ధి పథంలో భారత్



- ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం
- పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు హాజరు
- వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకునే దిశలో కేంద్ర, రాష్ట్రాల సమష్టి బాధ్యత మరింత పెరుగుతుంది

## ఓటు చోరీ.. ఇప్పుడు సీటు చోరీ

- దేశాన్ని మోదీ సర్వనాశనం చేశారు
- ఆయన పాలనలో అన్ని వర్గాలకు కష్టాలే మిగులుతున్నాయి
- పెండింగ్ కేసులు లేవు. బీజేపీ చేసిన చిన్న అభ్యంతరం ఆధారంగా ఈసీ ఆమె నామినేషన్‌ను రద్దు చేసింది
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ






## కాంగ్రెస్‌లో టీఎంసీ విలీన వార్తలు పూర్తిగా అవాస్తవం

- ఇండియా కూటమిని బలోపేతం చేసేందుకు టీఎంసీ, కాంగ్రెస్ నాయకత్వం మధ్య చర్చలు
- ఇతర పార్టీల ఎంపీలతో రాజీనామా చేయించి బీజేపీలో చేర్చుకోవడం 'సీటు దొంగతనం' లాంటిది
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె సి వేణుగోపాల్

# క్షేత్రస్థాయిలో 'అలసత్వ' అడ్డంకులు

- నిలిచిన గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు
- క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో కుంటుపడుతున్న విజయవాడ-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్టు పనులు
- న్యాయపరమైన చిక్కులు తొలగి అనుమతులు వచ్చినా, కింది స్థాయి అధికారుల ఉదాసీనతతో ముందుకు కదలని దస్త్రాలు



**అమరావతి**

విజయవాడ-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్టు పనులు క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో కుంటుపడుతున్నాయి. న్యాయపరమైన చిక్కులు తొలగి అనుమతులు వచ్చినా, కింది స్థాయి అధికారుల ఉదాసీనతతో దస్త్రాలు ముందుకు కదలడం లేదు. విచారణలు పూర్తై నెలలు గడుస్తున్నా అవార్డులు జారీ కాకపోవడంతో పరిహారం చెల్లింపులు నిలిచిపోయాయి. పరిహారం ఇవ్వనిదే పనులు చేపట్టవద్దంటూ భూయజమానులు అడ్డుకుంటున్నారు. దీంతో పలుచోట్ల పనులు ఆగిపోయాయి. 'భూములు పోయాయి, సాగు లేదు, పరిహారమూ రాలేదు' అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్లెయిమ్‌ల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితమయ్యారు.

వివరాలు 2లో..



## ఇది యుద్ధాల కాలం కాదు

- చర్చలు, దౌత్యమే సమస్యల పరిష్కారానికి సరైన మార్గం
- యుద్ధాలు, ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం
- బల్గేరియా పర్యటనలో పలువురు ఉన్నత నాయకులతో సమావేశం
- భారత్-యూరోపియన్ యూనియన్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అంగీకరించిన ఇరుదేశాలు

# రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన కూటమి అభ్యర్థులు ఏకగ్రీవం



- రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సానా సతీశ్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ, లింగమనేని రమేశ్
- నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటన
- రాష్ట్రం నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీకాగా ముగ్గురు టీడీపీ తరఫున, ఒకరు జనసేన తరఫున ఎన్నిక

**అమరావతి**

రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యులుగా సానా సతీశ్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ, లింగమనేని రమేశ్? ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో నలుగురూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ధ్రువీకరించింది. నాలుగు ఖాళీలకు నాలుగు నామినేషన్లే దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించింది. అనంతరం ఎన్నికైన సభ్యులకు ధ్రువపత్రాలు జారీ చేసింది. రాష్ట్రం నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీకాగా ముగ్గురు టీడీపీ తరఫున, ఒకరు జనసేన తరఫున ఎన్నికయ్యారు. ఏపీ నుంచి ఖాళీ అయిన 4 రాజ్యసభ స్థానాలకు కూటమి ఒప్పందం మేరకు 4 రాజ్యసభ స్థానాల్లో 1 జనసేన, 3 టీడీపీకి ఖరారైన సంగతి తెలిసిందే. రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ల

వివరాలు 2లో..

## భారత్, అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలు

- ట్రంప్ పోస్టుపై స్పందించిన మోదీ
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పోస్టుపై స్పందించిన ప్రధాని మోదీ
- భారత్-అమెరికా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని మోదీ వ్యాఖ్య



## కోటరీ దోపిడి.. జగన్ షాక్

**విజయవాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఒక కోటరీ ఉండేది. జగన్ సైతం వారినే నమ్మేవారు. వారు కూడా ఆర్థికంగా బలపడ్డారు. అయితే ఇప్పుడు అలా చుట్టూ ఉన్న నేతల అవినీతి బయటపడుతోంది. తనకు తెలియకుండా ఇంత అవినీతి చేశారా అన్నట్టు.. ఒక్కో లెక్క బయటకు వస్తోంది.. దీంతో ప్యాలెస్ లోపల తీవ్ర అప నమ్మకం, నిశ్శబ్దం కనిపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. తన పేరుతో దోపిడీ చేసి.. తనకు మాత్రం సగం కూడా ఇవ్వలేదని అంతిమ లబ్ధిదారుడు బాధపడుతున్నారట. కేవలం ఒకరు ఎంత పోగేసుకున్నారో.. ప్రత్యేక దర్యాప్తు బృందం లెక్కలు చెప్పడంతో తాడేపల్లి కోటరిలో ప్రకంపనలు రేగినట్లు తెలుస్తోంది . ఒకప్పుడు జగన్ చుట్టూ ఉంటూ.. పార్టీతో పాటు ప్రభుత్వ నిర్ణయాలను శాసించిన ఈ కోటరి పూర్తిగా చెల్లాచెదురయ్యింది. అయితే ఈ కోటరిలో క్రియాశీలక పాత్ర పోషించిన విజయసాయిరెడ్డి ముందుగానే బయటకు వెళ్లిపోయారు. అలా అనేదానికంటే జగన్మోహన్ రెడ్డి ఆయనను పక్కన పడేశారుఅధికారం కోల్పోయిన తర్వాత విజయసాయిరెడ్డి విషయంలో జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వైరల్ అయ్యాయి. సాయి అన్నకు వయసు అయిపోయింది అంటూ తేల్చి చెప్పి ఆస్థానంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని తెచ్చి పెట్టారు. అయితే చెవిరెడ్డి సైతం జగన్మోహన్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యంతో వందల కోట్లు వెనుకేసుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. మద్యం కుంభకోణం దర్యాప్తు తర్వాత చెవిరెడ్డి సంపాదన బయటకు రావడంతో జగన్మోహన్ రెడ్డి సైతం ఆశ్చర్యపోయారట. అందుకే ఇటీవల చెవిరెడ్డి విషయంలో కూడా జగన్మోహన్ రెడ్డి అనుమానిస్తున్నారట. అనవసరంగా చెవిరెడ్డిని తీసుకొచ్చి విజయసాయిరెడ్డిని వదులుకున్నానని బాధపడుతున్నారట జగన్మోహన్ రెడ్డి.

## కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దని సూచించారు. మౌలిక వసతులు, స్థిరమైన విధానాలపై దృష్టి పెట్టాలని ఆయా రాష్ట్రాలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఇళ్లు, తాగునీరు, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ సహా 7 ప్రాథమిక అవసరాలు కల్పించడమే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు.

**'ప్రాజెక్ట్ సంజీవని' అమలు..**

సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న 10శాతం మంది.. వెనుకబడిన 20శాతం మందిని ఆదుకునేలా వినూత్న ౄ4-వీడీఖ 10-20' కార్యక్రమం తీసుకువచ్చినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఏపీలో నివారణ ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ హెల్త్ రికార్డుల కోసం 'ప్రాజెక్ట్ సంజీవని' అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేసేలా ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తున్నట్లు వివరించారు.

**సంతానోత్పత్తి రేటు తగ్గడంపై ఆందోళన..**

ఏపీలో సంతానోత్పత్తి రేటు 1.5శాతం కంటే తగ్గడంపై సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మానవ వనరుల కొరత, వృద్ధాప్య సమస్యలను అధిగమించేందుకు ఏపీలో కొత్త 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకువస్తామని వివరించారు. వికసిత్ భారత్ 2047 సాధన కోసం కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఏపీకి 30 వేల కోట్ల ప్రాజెక్టు...



**విజయవాడ :** ఏపీకి మరో భారీ ప్రాజెక్టు రానుందా అంటే అవుననే వినిపిస్తోంది. తమిళనాడులోని తూత్తుకుడిలో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని భావించిన మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ ఇప్పుడు ఏపీవైపు దృష్టి సారించినట్లు సమాచారం. తూత్తుకుడి ప్రాజెక్టు కోసం తమిళనాడు ప్రభుత్వంతో ఒప్పందం కూడా కుదుర్చుకుంది. అయితే ఆ తర్వాత తమిళనాడు సర్కారు నుంచి సరైన స్పందన లేకపోవటంతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.ఏపీలో రూ.29 వేల కోట్ల పెట్టుబడులు పెట్టే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాబోతోందా అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. మనదేశంలోనే ప్రముఖ నౌకా నిర్మాణ సంస్థ మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళికలు రచిస్తోంది. తమిళనాడులోని తూత్తుకుడిలో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు కోసం ఆ రాష్ట్రానికి గతంలో ప్రతిపాదనలు చేసింది ఎండీఎల్. అయితే దీనిపై తమిళనాడు ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవటంతో.. ఇప్పుడు ఏపీవైపు దృష్టి సారించినట్లు వార్తలు వస్తున్నాయి. తూత్తుకుడిలో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ప్రాజెక్టు కోసం 2025 సెప్టెంబర్ నెలలో మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ తమిళనాడు ప్రభుత్వంతో ఒక ఒప్పందం చేసుకుంది.అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసిక ఫలితాల సమీక్షా సమావేశంలో బోర్డు ఆమోదం తర్వాత, ఈ ప్రాజెక్ట్ కోసం రూ.15 వేలకోట్ల నుంచి రూ.18 వేలకోట్ల వరకూ పెట్టుబడులు పెడతామని ఎండీఎల్ సంస్థ ప్రకటించింది.3,00,000 ఆచి సామర్థ్యంతో.. అతిపెద్ద ముడి చమురు రవాణా నౌకల అవసరాలను తీర్చే ఉద్దేశంతో.. 1,050 ఎకరాల విస్తీర్ణంలో గ్రీన్ ఫీల్డ్ షిప్ యార్డ్‌ను పది నుంచి 12 ఏళ్లలో అభివృద్ధి చేసే ప్రణాళికకు ఆమోదం తెలిపింది.అయితే వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ఈ క్లస్టర్ ప్రాజెక్టు కోసం తమిళనాడు ప్రభుత్వం ఒక విదేశీ కంపెనీని తీసుకువచ్చిందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ తనకు ఉన్న ప్రత్యా?మ్నాయ మార్గాలపై దృష్టి పెట్టినట్లు సమాచారం. ఈ క్రమంలోనేఆంధ్రప్రదేశ్‌లో భారీ నౌకా నిర్మాణ క్లస్టర్ ఏర్పాటు కోసం రూ.29,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టాలని ఎండీఎల్ యోచిస్తోంది. ఇందులో భాగంగా సాధ్యాసాధ్యాలపై అధ్యయనం జరిపేందుకు ఎండీఎల్ బృందం త్వరలోనే ఏపీలో పర్యటించనున్నట్లు సమాచారం.

**ఏం జరిగిందంటే..**

2025 సెప్టెంబర్ 19న.. తూర్పు తీర ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు మజ్‌గావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ ఎంవోయూ చేసుకుంది. తూత్తుకుడిలో గ్రీన్ ఫీల్డ్ షిప్ యార్డులు ఏర్పాటు చేసేందుకు ఎండీఎల్‌తో పాటుగా కొచ్చిన్ షిప్ యార్డు కూడా తమిళనాడు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. రెండూ కలిసి రూ.30 వేలకోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. ఇక గతేడాది నవంబర్ నెలలో జరిగిన బోర్డు సమావేశంలో తూత్తుకుడిలో రూ.15000 వేలకోట్లు నుంచి రూ.18 వేలకోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎండీఎల్ ప్రకటించింది. అప్పటి నుంచి స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం నుంచి ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ కోసం ఎదురుచూస్తోంద గతేడాది ఆఖర్లో జరిగిన తమిళనాడు రైజింగ్ ఇన్‌వెస్ట్‌మెంట్ కాంక్లేవ్‌లోతి అనే విదేశీ కంపెనీ తూత్తుకుడిలో షిప్ యార్డ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అలాగే తమిళనాడు ప్రభుత్వంతో ఎక్స్ క్లూజివ్ బిజినెస్ కోపరేషన్ అగ్రిమెంట్ కూడా కుదుర్చుకుంది. దీంతో మజ్‌గావ్ డాక్ ప్రత్యామ్నాయంగా ఏపీవైపు దృష్టి సారించినట్లు సమాచారం.

# వామపక్షాల దారెటు...



**విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో వామపక్ష భావజాలం కాస్తా పక్కదారి పట్టినట్టు కనిపిస్తోంది. మొన్నటి ప్రొఫెసర్ నాగేశ్వర్ ఎపిసోడ్లో కూడా ఇది స్పష్టమైంది. ఇప్పుడు తాజాగా విశాఖపట్నంలో వామపక్షాల నేతలు వ్యవహరించిన తీరు అభ్యంతరకరంగా ఉంది. రాజకీయ ప్రేరేపితం అన్నట్టు వారి ప్రవర్తన ఉంది. కూటమి వచ్చిన తర్వాత వామపక్షాలతో పాటు ప్రజా సంఘాలకు కొంత స్వేచ్ఛ వచ్చిన మాట వాస్తవం. ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో కనీసం నోరు తెరవ లేకపోయారు వామపక్షాల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు. అంతలా ఉక్కు పాదం మోపారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇప్పుడు కూటమి వచ్చిన తర్వాత స్వేచ్ఛ ఇస్తే.. మరోలా మాట్లాడుతున్నారు. లేనిపోని వివాదాలు తెచ్చుకుంటున్నారు. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో జగన్మోహన్ రెడ్డి వామపక్షాలను ఎంతలా చూశారో అందరికీ తెలిసిన విషయమే.. ఇప్పుడు వారిద్దరి పార్టీలకు మైలేజ్ వచ్చేందుకు ఇదే వామపక్షాల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు ప్రయత్నిస్తుండటం మాత్రం విమర్శలకు తావిస్తోంది.వామపక్షాలతో పాటు ప్రజా సంఘాలు అంటే ముందుగా గుర్తొచ్చేది సమస్యల పరిష్కారం. కార్మికులతో పాటు ఉద్యోగులు వామపక్షాలను ఆశ్రయిస్తారు. ఎందుకంటే వారు పోరాటం చేస్తే ఏదో ఒక సమస్యకు పరిష్కార మార్గం దొరుకుతుందన్న ఆశ. అయితే ఇప్పుడు వామపక్షాలతో పాటు ప్రజా సంఘాలు రాజకీయ ప్రేరేపితం అనే చట్రంలో చిక్కుకుంటున్నాయి. లేనిపోని వివాదాలకు అవకాశం కల్పిస్తున్నాయి. సమస్యలకు పరిష్కారం మరిచి.. మరింత జఠిలం చేస్తున్నాయి. తాజాగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఘటనకు సంబంధించి.. బాధితుల పరామర్శకు వెళ్లిన.. బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చిన మంత్రి లోకేష్ పై నిలదీసినంత పని చేశారు. ఆయన సైతం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ.. చనిపోయింది మీ కుటుంబాలు వారు కాదు కదా? బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు అంటూ.. విరుచుకు పడే దాకా పరిస్థితి వచ్చింది.ఇప్పుడు అనవసరంగా విశాఖకు చెందిన వామపక్షాల నేతలు ట్రోల్ అవుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అంశం తెరపైకి వచ్చింది. నాడు జగన్ సర్కార్ నోరు తెరవలేదు. కనీసం ప్రైవేటీకరణను నిలువరించే ప్రయత్నం చేయలేదు. ఎప్పుడైతే బిజెపితో టిడిపి, జనసేనకు పొత్తు కుదిరిందో.. నాటి నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం యూటర్న్ తీసుకుంది. ప్రైవేటీకరణ ఆగింది. 13 వేల కోట్ల రూపాయల ప్యాకేజీ సమకూరింది. వైసీపీ హయాంలో కొందరు వామపక్షాల నేతలు చెట్టాపట్టాలు వేసుకుని తిరిగారు వైసీపీ నేతలతో. కానీ ఇప్పుడు మాత్రం బాధ్యతగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. స్టీల్ ప్లాంట్ అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తుంది. కేంద్ర ఉక్కు శాఖ పర్యవేక్షిస్తుంది. మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చింది. అయితే ఇప్పుడు వైసీపీ ట్రాప్ లో పడి వామపక్షాల నేతలు సమస్యలకు పరిష్కారం చూపించాల్సింది పోయి? తామే సమస్యలను సృష్టిస్తున్నారు. వారికి ఉన్న మంచి పేరును చెడగొట్టుకుంటున్నారు

## రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన కూటమి అభ్యర్థులు ఏకగ్రీవం

-మొదటిపేజీ తరువాయి

స్వీకరణ గడువు సోమవారంతో ముగిసింది. మంగళవారం నామినేషన్ల పరిశీలన, బుధవారం ఉపసంహరణకు చివరి తేదిగా గడువు పెట్టారు. చివరికి నాలుగు ఖాళీలకు నాలుగు నామినేషన్లే దాఖలవడంతో నేడు (గురువారం) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటించింది.

**పార్టీకి అండగా నిలిచిన భాష్యం రామకృష్ణ**

విద్యావేత్త, భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అన్ని విధాలా అండగా నిలిచారు. 2024లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పార్టీ సంస్థాగత నిర్మాణం, శిక్షణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. 2024 ఎన్నికల్లో గుంటూరు లోక్‌సభ టికెట్ ఆశించినా వివిధ కారణాలతో ఆయనకు దక్కలేదు. అయినప్పటికీ పార్టీని వీడకుండా సేవలందిస్తున్నారు. త్షజాగా కూటమి టీడీపీ రాజ్యసభ సీటును భాష్యం రామకృష్ణకు కేటాయించింది.

**సానా సతీశ్‌కు మరో అవకాశం**

కాకినాడకు చెందిన సానా సతీశ్ 2024 ఎన్నికల్లో లోక్‌సభ టికెట్ ఆశించినా రాలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 2024 డిసెంబరులో మోపిదేవి వెంకటరమణారావు రాజీనామాతో జరిగిన రాజ్యసభ ఉప ఎన్నికలో సతీశ్ ఎన్నికయ్యారు. ఏడాదిన్నర మాత్రమే ఎంపీగా ఉన్నందున, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని మరోసారి అవకాశం ఇచ్చారు.

**ఆ ఉద్దేశంతో చింతకాయల విజయ్‌కు**

బీసీ సామాజికవర్గానికి అవకాశం ఇవ్వడంతో పాటు యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అధిష్ఠానం చింతకాయల విజయ్‌ను ఎంపిక చేసింది. విజయ్ తండ్రి అయ్యన్నపాత్రుడు శాసనసభాపతిగా ఉన్నా, టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో విజయ్ పార్టీకి చేసిన సేవలు ఆయన ఎంపికకు కలిసొచ్చాయి. 2024 ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభ టికెట్ ఆశించినా అప్పటి రాజకీయ సమీకరణాల వల్ల దక్కలేదు. తన కుమారుడికి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ఈసారి గట్టిగా కోరడంతో ఆ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని విజయ్‌కు ఛాన్స్ ఇచ్చారు.

**పవన్ ఆలోచనలకు ఆకర్షితులైన లింగమనేని రమేశ్**

జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్ పేరు పార్టీ అధిష్ఠనం ఎంపిక చేసింది. లింగమనేనికి పార్టీతో 2015 నుంచి అనుబంధం ఉందని పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలనే పవన్ ఆలోచనలకు లింగమనేని ఆకర్షితులయ్యారన్నారు. 2019 ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వచ్చినా లింగమనేని, పవన్ వెంటే ఉన్నారని గుర్తు చేశారు. ఓర్పుతో ఉన్నవారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించామన్నారు. నేతల కులమతాలు పట్టించుకోకుండా అవకాశం కల్పించామని తెలిపారు. ఇదే సూత్రాన్ని రాజ్యసభ అభ్యర్థి ఎంపికలోనూ పవన్ అనుసరించారని హరిప్రసాద్ స్పష్టం చేశారు.

## చంద్రబాబే పోలీస్.. చంద్రబాబే లాయర్

**తాడేపల్లి:** డీఎస్సీ పరీక్ష పేపర్ తయారీ దగ్గరి నుంచి.. ఫలితాల వెల్లడిదాకా ప్రతీ దశలోనూ నిబంధలను మీరి ప్రవర్తించారని.. ఇక్కడే అవకతవకలు జరిగాయని స్పష్టమవుతోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. మెగా డీఎస్సీ స్కామ్‌పై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారాయన. డీఎస్సీ మాత్రమే కాదు, ఏ పరీక్షకైనా పేపర్ తయారీ, ప్రశ్నలు అప్‌లోడ్ చేయడం, డిజిటల్ నిర్వహణ ఇవన్నీకూడా అత్యంత గోప్యంగా జరగాలి. కానీ ఈ ప్రభుత్వంలో ఆ రహస్య ప్రక్రియకు పూర్తిగా తూట్లు పొడిచారు. డీఎస్సీ క్వశ్చన్ పేపర్లను తయారు చేస్తుంది. పరీక్ష నిర్వహణను డీఎస్సీ కన్వీనర్ చూస్తారు. కాని ఈ చంద్రబాబు ప్రభుత్వం ఆ కన్వీనర్‌ను పక్కనపెట్టి, క్వశ్చన్ పేపర్ల తయారీ.. నిర్వహణ, ఈ రెండు కీలక బాధ్యతలను కూడా ాజజు=ా డైరెక్టర్‌కు అప్పగించింది. డీఎస్సీ పరీక్షల్లో పారదర్శకతను దెబ్బతీసింది, అక్రమాలకు ఉద్దేశపూర్వకంగానే ఆజ్యం పోసింది. ఇక్కడ నుంచే మొదలైంది స్కెచ్.. రహస్యంగా జరగాల్సిన ప్రశ్నాపత్రం తయారీ, అప్‌లోడింగ్ పని పనిని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో చేయించారు. ఎక్కడైనా పరీక్షల ఫలితాలను పారదర్శకంగా ప్రకటిస్తారు. కానీ బాబు పెట్టిన డీఎస్సీ మాత్రం ఎక్కడా డిస్‌ప్లే లేదు. సెలెక్టెడ్ అభ్యర్థులకు మాత్రమే మెసేజ్‌లు పంపారు. మార్కులు, కటాఫ్, ర్యాంకులు ఎక్కడా డిస్‌ప్లే చేయలేదు. ఆన్‌లైన్ పేరుతో మొత్తం ప్రక్రియ సెంట్రలైజ్ చేశారు. 1:1 రేషియోలో కాల్ లెటర్లు పంపారు.. .. నవీన్ అనే వ్యక్తి మెరిట్ సాధించాడు. అతను సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు రాలేదని ఉద్యోగం ఇవ్వలేదట. మెరిట్ లిస్టులో పేరు తీసేసి, ఆ కేండిడేట్ డేటాను మాయం చేసి, కాల్‌లెటర్ ఇవ్వనప్పుడు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఎలా వస్తాడు?. నిజంగా మెరిట్ వస్తే ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదు. తప్పు జరగకపోతే నవీన్ డేటా ఎందుకు తొలగించారు. అంటే తప్పు జరిగినట్లు ఒప్పుకున్నట్లే కదా. మీరు చెప్పేవి కాకమ్మ కబుర్లు కావా? అందుకే కదా అతను కోర్టుకు పోయింది?. ఒక కేండిడేట్‌కు ఫస్ట్ ర్యాంకు వస్తే, అందులోనూ గవర్నమెంట్ టీచర్ ఉద్యోగం వస్తే, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు రాడా?. మీరు ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నారు. చంద్రబాబు చెబుతున్న కారణాలు హాస్యాస్పదంగా ఉన్నాయి. పేపర్ లీక్ దాచిపెట్టడానికి నానా అగచాట్లు పడుతున్నారు. పేపర్ తయారీలో ఎవరెవరు ఉన్నారు? డిజిటల్ యాక్సిస్ ఎవరి చేతుల్లో ఉంది. పేపర్ ఎంత మందికి లీక్ అయింది.. ఎంత ముడుపులు చేతులు మారాయి? ఇవి తేలాలి కదా?. అన్నీ తేలాలి. ఇలాంటి తప్పులు ఇంకెన్నో, అందుకే మేం సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్రంలో చంద్రబాబు పోలీస్.. ఆయనే లాయర్. అధికారం మీదే.. అధికారులు రిపోర్ట్ చేసేది మీకే. అధికారంలో ఉన్నది ఆయనే.. ఇక నిజాలు ఎలా బయటకు వస్తాయి? న్యాయం ఎలా జరుగుతుంది?. రాష్ట్రంలో వ్యవస్థల మీద ఎవరికైనా నమ్మకం ఉందా?. అందుకే సీబీఐ విచారణ కోరుతున్నాం. చంద్రబాబు కొడుకు విద్యాశాఖ మంత్రి కాబట్టే థర్డ్ పార్టీ ఏజెన్సీ వస్తేనే నిజాలు బయటకు వస్తాయి అని వైఎస్ జగన్ అన్నారు.

## క్షేత్రస్థాయిలో 'అలసత్వ' అడ్డంకులు



-మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్ కడప జిల్లాలోని చాపాడు మండలం పిచ్చపాడు వద్ద ప్యాకేజీ-6 పరిధిలో రూ.8.05 కోట్ల విలువైన 17.94 హెక్టార్ల భూసేకరణ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇక్కడ ఎన్‌హెచ్- 40 వద్ద ప్రతిపాదించిన 'డబుల్-ట్రాంపెట్ ఇంటర్ ఛేంజ్'కు వ్యతిరేకంగా రైతులు కోర్టుకు వెళ్లడంతో 2023 నుంచి స్టే ఉంది. ఫిబ్రవరి 24న హైకోర్టు ఎన్‌హెచ్ఏఐకి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. మార్చి 7న 3జీ అవార్డు ఆమోదాన్ని భూసేకరణ అధికారికి పంపినా, మూడు నెలలుగా చాపాడు తహసీల్దార్ కార్యాలయంలో దస్త్రాలు కదలడం లేదు. దీంతో పనులకు అంతరాయం కలుగుతోంది.

**చొరవ కొరవడిన యంత్రాంగం**

వేముల మండలం వేల్పుల గ్రామ పరిధిలో ప్యాకేజీ- 4,5 కింద 32.66 హెక్టార్ల భూమిని సేకరించాలి. ఏప్రిల్ 7న విచారణ పూర్తయినా 3జీ అవార్డు సాధనలో అధికారులు చొరవ చూపడం లేదు. ప్యాకేజీ- 5 పరిధిలోని తిప్పలూరులో 6.92 హెక్టార్లకు 3ఈ నోటీసులు ఇచ్చి వదిలేశారు.

**పరిహారంలోనూ జాప్యం**

పోరుమామిళ్ల మండల పరిధిలో ప్యాకేజీ- 8 కింద నిర్మించనున్న డబుల్ - ట్రాంపెట్ ఇంటర్ ఛేంజ్ వద్ద భూసేకరణ ఆగింది. క్లెయిమ్‌ల సేకరణ, పరిహారం చెల్లింపులో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. బొప్పాపురంలో 25, చెన్నారెడ్డిపేటలో 91 క్లెయిమ్‌లు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి.

# కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యల పై సమీక్ష సమావేశం




**విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 11:** కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన రెవెన్యూ సమస్యల పై సమీక్ష సమావేశంలో దక్షిణ నియోజకవర్గాల ఎమ్మెల్యే లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన పలు కీలక సమస్యలను ఎమ్మెల్యే లు సమావేశం దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ఎండోమెంట్ భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అలాగే రిజిస్ట్రేషన్ కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. అదే విధంగా సీఐఎస్ఎఫ్ ఆధీనంలో ఉన్న ప్రహ్లాద కళ్యాణఈ మండపాన్ని ఖాళీ చేయించి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటు లోకి తీసుకురావాలని సూచించారు. దక్షిణ నియోజకవర్గంలో రైతు బజార్ ఏర్పాటు, కేజీహెచ్‌లో మదర్ అండ్ చైల్డ్ బ్లాక్ నిర్మాణం, గృహ నిర్మాణాలకు అవసరమైన అనుమతులు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా వేగవంతంగా మంజూరు చేయడం, గోషా హాస్పటల్ లో పలు అభివృద్ధి అంశాలు, విసిటిపీఎల్ విస్తరణలో భాగంగా 543 మంది మత్స్యకారులకు సెంటు భూమి మంజూరు చేయాలని, గ్రంథాలయాల సమస్యల పరిష్కారం వంటి అంశాలను కూడా సమావేశంలో ప్రస్తావించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే లు కోరారు.
ఈ సమావేశంలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు గణబాబు, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఒయాసిస్ సేవల్ని ప్రజలు గుర్తించాలి ప్రత్తిపాటి.

- ఉపాధి కల్పనతో పేద, మధ్య తరగతి మహిళలు, స్కాలర్ షిప్ లతో విద్యార్థులకు ఒయాసిస్ సంస్థ భరోసా ఇస్తోంది.
- విద్యార్థులకు స్కాలర్ షిప్పులు, మహిళలకు కుట్టుమిషన్లు అందచేసిన ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట, పెన్ సత్తా, జూన్ 11:** పేద, మధ్య తరగతి విద్యార్థుల విద్యాభ్యాసం, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్న ఒయాసిస్ స్వచ్ఛంద సంస్థ కృషి, సేవల్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. గురువారం పట్టణం లోని కందిమళ్ల జయమ్మ ఆసుపత్రిలో ఒయాసిస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, మహిళలకు కుట్టు మిషన్లు అందచేశారు. పది, ఇంటర్ లో ఉత్తమ ప్రతిభ చూపిన 25 మంది ప్రభుత్వ విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందించారు. 7 గురు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. విద్యార్థులు, మహిళలకు అండగా నిలుస్తూ, వారి జీవితాలను మెరుగుపరుస్తున్న ఒయాసిస్ సంస్థ సేవలు నిజంగా వెలకట్టలేనివని ప్రత్తిపాటి తెలిపారు. తనకు తెలిసిన దాతల్ని సంప్రదిస్తూ, వారు అందించే ఆర్థిక సాయంతో విద్యాదానం చేస్తున్న వైద్యరాలు జయమ్మ సేవల్ని ప్రభుత్వాలు, ప్రజలు గుర్తించాలన్నారు. ఉపాధి లేక కుటుంబపోషణ భారమై ఏంచేయాలో తెలియని ఎందరో మహిళల జీవితాలకు ఒయాసిస్ సంస్థ కొండంత భరోసా ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మజీ మర్కెట్ యార్డు చైర్మన్ తేళ్ల సుబ్బారావు, కారుమంచి శివరావు, ఒయాసిస్ సభ్యులు కరణం విజయ, మరేళ్ల ఇందిరా, ప్రఫుళ్ళ దేవి, పాములపాటి శివకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# నేవల్ డాక్ యార్డ్ లో యోగాంధ్ర కార్యక్రమం





**విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 11 :** యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని, 21 వ తేదీన ఆర్కే బీచ్ లో నిర్వహించే ప్రపంచ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు.
12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పరిష్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం నేవల్ డాక్ యార్డ్ నందు యోగా కార్యక్రమం భారత నౌకా దళం, జిల్లా యంత్రాంగం, ఆయుష్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తూర్పు నౌకా దళ వైస్ అడ్మిరల్ సుశీల్ మీనన్, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆంధ్ర యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తులసిరావు, ఆయుష్ బృందం ఆధ్వర్యంలో యోగాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభిషిక్త్ కిషోర్ ఈ నెల 21 వ తేదీన నిర్వహించనున్న 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా ఈరోజు నావెల్ డాక్ యార్డ్ నందు యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా 12 వ తేదీన రుషి కొండ బీచ్ నందు, 15 వ తేదీన ముడసర్లోవ గోల్ఫ్ కోర్ట్ నందు యోగ కార్యక్రమాలు నిర్వహించ బడతాయని, 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆర్కే బీచ్ నందు నిర్వహించ బడుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగా సాధన చేయాలని, తద్వారా ఆరోగ్యం మెరుగుపరచుకోవాలని తెలిపారు. యోగా ప్రాముఖ్యతను అందరికీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, ఆర్ డి ఒ అఖిల్ సూర్యాతేజ్, రిటైర్డ్ వింగ్ కమాండర్ పి సి శేఖర్, ఆయుష్ శాఖ ఆర్ డి డి శ్రీనివాసులు, నోడల్ అధికారి డా. చంద్రశేఖర్, నావల్ అధికారులు, జిల్లా అధికారులు, మాజీ సైనికులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఊపిరితిత్తులు క్షయ వ్యాధి పరీక్షలు

**ధర్మవరం, పెన్ సత్తా, జూన్ 11:** పట్టణం 34 వ వార్డ్ రాజేంద్రనగర్ లో నిర్వహించిన 50 నుంచి 60 సంవత్సరాల పైబడిన వారికి మొబైల్ హ్యాండిల్ ఎక్స్ రే మిషన్ ద్వారా ఊపిరితిత్తులు క్షయ వ్యాధి పరీక్ష చేసి దీని ద్వారా ముందుగానే టీ బి వ్యాధి రాకుండా నిర్ధారించి వచ్చినవారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని యూ పీ హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీ దత్త, టీ బి సూపర్వైజర్ కిష్టప్ప తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు నాగూర్ ఉమర్ (స్టాలిన్), జిల్లా టీ బి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఆంజనేయులు, టీబీ సూపర్వైజర్ భాషా, మలేరియా అసిస్టెంట్ బ్రహ్మానంద రెడ్డి, సచివాలయ ఏఎన్ఎం శివమ్మ, ఆశ వర్కర్ సువర్ణ, శివ సాయి అంగన్వాడి టీచర్ పాల్గొనడం జరిగింది.

## యార్లగడ్డ ఆదేశాల మేరకు ఆర్వో ప్లాంట్ల ప్రక్షాళన.

పలు గ్రామాల్లో ఆర్వో ప్లాంట్ల ఫిల్టర్ల మార్పు.



**గన్నవరం, పెన్ సత్తా, జూన్ 11:** నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆర్వో ప్లాంట్ల ప్రక్షాళనకు నడుం బిగించారు. ఆయన ఆదేశాల మేరకు నియోజకవర్గం లోని ప్రజలకు తాగునీరు అందిస్తున్న ఆర్వో వాటర్ ప్లాంట్ లు పూర్తి స్థాయిలో ప్రక్షాళనకు నోచుకున్నాయి. తాగునీటిలో నాణ్యత లోపం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నందున గన్నవరం నియోజకవర్గం లోని ప్రభుత్వ, ప్రైవేటు వాటర్ ప్లాంట్లను తనిఖీలు చేసి ప్రజలకు నిర్దేశిత ప్రమాణాల మేరకు సురక్షిత తగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు 10 రోజుల క్రితం అధికారులు ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రంగంలో హుటాహుటిన దిగిన అధికారులు గన్నవరం మండలం లోని 36 ప్రయివేటు, 15 గ్రామ పంచాయతీ, ఉంగుటూరు మండలం లోని 22 ప్రయివేటు, 6 పంచాయతీ, బాపులపాడు మండలం లోని 23 ప్రయివేటు, 16 పంచాయతీ, వెరసి మూడు మండలాల్లోని మొత్తం 118 ఆరో ప్లాంట్లో తనిఖీ చేసి ఈ ప్లాంట్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న నీటి నమూనాలు సేకరించి ల్యాబుల్లో నాణ్యత పరీక్షలు చేయించారు. వీటిలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నడుస్తున్న ఉంగుటూరు మండలం నారయ్య అప్పారావు పేట, వెల్దిపాడు ఆరో ప్లాంట్లు, గన్నవరం, గోపవరం గూడెం, బాపులపాడు మండలం కే. సీతారాంపురం, ఓగిరాల రంగన్నగూడెం గ్రామాల్లోని ఆర్వోప్లాంట్ల ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు నిర్దేశిత ప్రమాణాల మేరకు లేకపోవడంతో ఈ వాటర్ ప్లాంట్లలో యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు నిర్వహించి ఫిల్టర్లు మార్చి కొత్త ఫిల్టర్లు ఏర్పాటు చేశారు. మూడు మండలాల్లోని ప్రైవేట్ ప్లాంట్ల నిర్వాహకులు ఎమ్మెల్యే తనిఖీలకు ఆదేశించినట్లు తెలిసిన వెంటనే తమ ప్లాంట్లకు మరమ్మతులు నిర్వహించి అన్ని సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం మూడు మండలాల్లోని 118 ఆర్వో ప్లాంట్లలోనూ ప్రజలకు సురక్షిత తాగునీరు అందుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు నివేదిక అందచేశారు. ప్రతి మూడు నెలలకు ఆర్వో ప్లాంట్లను తనిఖీ చేసి నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని యార్లగడ్డ ఆదేశించారు. సురక్షిత తాగునీరు అందించేదుకు చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావ్ కు ప్రజల కృతజ్ఞతలు తెలిపారు.ం

## అక్రమ సంబంధం నేపథ్యంలో దారుణ హత్య, భార్యా భర్తల అరెస్ట్.




**చిలకలూరిపేట,పెన్ సత్తా, జూన్ 11:** అక్రమ సంబంధం నేపథ్యంలో ఒక వ్యక్తిని అతి క్రూరంగా కొట్టి, గొంతుకు తాడు బిగించి హత్య చేసిన కేసులో నిందితులను రూరల్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసరావుపేట డిఎస్పీ వి. హనుమంతరావు కేసు వివరాలను వెల్లడించారు. పేట మండలం పసుమర్రు గ్రామానికి చెందిన షేక్ జాకీర్ హుస్సేన్ (45) టింకరింగ్ పనులు చేసుకుంటూ ఉంటాడు. అతనికి పట్టణానికి చెందిన షేక్ కాలేషా భార్య మనీషాతో అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ విషయమై కాలేషా, మనీషా దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. గొడవల కారణంగా వారు తమ సొంత ఇల్లు వదిలి రెడ్ల బజార్‌లో అద్దె ఇంట్లోకి మారినప్పటికీ, జాకీర్ హుస్సేన్ - మనీషాల అక్రమ సంబంధం కొనసాగింది. దీనితో విసిగిపోయిన కాలేషా.. జాకీర్ వల్ల మన కాపురం పాడవుతోంది, వాడిని చంపేస్తే మనం సంతోషంగా ఉండొచ్చు అని భార్యను ఒప్పించాడు. భర్త పథకానికి మనీషా కూడా అంగీకరించింది. ఈ క్రమంలో ఈ నెల 1 వ తేదీన మనీషా తన ఫోన్ ద్వారా జాకీర్ హుస్సేన్‌ను పిలిపించింది. అనంతరం భార్యా భర్తలిద్దరూ కలిసి జాకీర్‌ను దారుణంగా కొట్టి, తాడుతో గొంతు నులిమి హత్య చేశారు. సాక్ష్యాలను దాచిపెట్టేందుకు మృతదేహాన్ని వేలూరు - జాలాది రోడ్డు పక్కన పడవేసి పరారయ్యారు. ఈ నెల 2 వ తేదీన మృతదేహాన్ని చూసిన మృతుడి భార్య షేక్ షఫియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలూరిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు (సిఆర్. నెం. 60/2026 యు/ఎస్ 103(1), 238 ఆర్/డబ్ల్యూ 3(5) బియెన్ఎస్). పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు, నరసరావుపేట డిఎస్పీ పర్యవేక్షణలో చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు, ఎస్ఐ జి. అనిల్ కుమార్, సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. ఎటువంటి క్లూస్ లేని ఈ కేసును పోలీసులు సాంకేతిక ఆధారాలతో ఛేదించారు. గురువారం (జూన్ 11) మధ్యాహ్నం 3 గంటల సమయంలో చిలకలూరిపేట మండలం, మానుకొండవారిపాలెం గ్రామ పరిధిలో నిందితులైన షేక్ కాలేషా ఏ కాలేషా వలి (35), షేక్ మనీషా (31)లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన రక్తం తడిచిన చెక్క, తాడుతో పాటు నిందితుల ఫోన్లు, మృతుడిని తరలించేందుకు వాడిన టాటా ఏస్ వాహనం, మృతుడి స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. క్లిష్ట మైన ఈ హత్య కేసును ఎంతో చాకచక్యంగా ఛేదించిన చిలకలూరిపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సుబ్బానాయుడు, ఎస్ఐ శ్రీ జి. అనిల్ కుమార్, పోలీస్ సిబ్బందిని పల్నాడు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## గూడుపమ్మను దర్శించుకున్న జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారిణి



**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 11:**నక్కపల్లి మండలం రేబాక గూడుపమ్మతల్లి ఆలయాన్ని గురువారం యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారిణి, ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ లావణ్య దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమలు అమ్మవారికి సమర్పించారు. ఆలయ అర్చకులు ఆమె గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆలయ ప్రాంగణం ప్రకృతి సోయగాలమధ్య ఎంతో అద్భుతంగా వుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆలయం ఎన్నో విశిష్టతలకు నిలయంగా మారిందని యోగ గురువు దవర సింగ్ రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను ఆలయం తరపున శేషవస్త్రంతో సత్కరించారు. ఆమె వెంట ఆయుష్ ఫార్మసిస్టు భీశెట్టి రామకృష్ణ, గణేశ్ వున్నారు.

## నేడు నక్కపల్లి లో శ్రీ సంపత్ వినాయక వార్షికోత్సవ వేడుకలు



**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 11:** మండల కేంద్రం నక్కపల్లి వెంకట నగర్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ సంపత్ వినాయక స్వామి సప్తమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరగనున్నాయి. ఉదయం స్వామివారి ఆలయం వద్ద గణపతి పూజ, అభిషేకాలు, అర్చనలు, మండపారాధన గణపతి హోమం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం స్వామివారి ఆలయం వద్ద భారీ ఎత్తున అన్న సమారాధన జరుగుతుందని భక్తులంతా వచ్చి స్వామివారి తీర్ధప్రసాదాలు స్వీకరించాలని శ్రీ సంపత్ వినాయక స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## జిల్లా మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారి చింతకాని లో ఆకస్మిక పర్యటన.






**చింతకాని పెన్ సత్తా, జూన్ 11**చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు ప్రతినెలా జరుపుకునే ఆశా డే కార్యక్రమానికి ఆకస్మికంగా హాజరై నేషనల్ ప్రోగ. ముఖ్యంగా రాబోయే పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని తగిన ఏర్పాట్లు యాక్షన్ ప్లాన్లు తయారైనవని ఆరా తీశారు ముఖ్యంగా రాబోయే వర్షాకాలంలో ఎదురయ్యే చికెన్ గున్యా డెంగ్యూ కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు గైకొనవలనని వైద్య సిబ్బందికి మరియు ఆశలకు సూచించినారు అదేవిధంగా ఇప్పటినుంచి ప్రతి మంగళవారం ప్రతి శుక్రవారం వారంలో డ్రై డే ఫ్రైడే క్రమం తప్పకుండా గృహ సందర్శన చేసి డివాటరింగు లార్వా పెరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేసినారు అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సాధారణ కానుపులకు మోటివేషన్ చేసి ఎక్కువ కాన్పులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అల్తాఫ్ వైద్యాధికారికి సూచించిన అయినది. ముఖ్యంగా స్టాప్ డయేరియా ఈనెల 16 నుంచి 30 వరకు క్రమం తప్పకుండా చేయవలెనని వైద్యాధికారికి మరియు సిబ్బందికి ఆశాలకు జరగవలెనని చెప్పినారు ...!

# సర్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి.

**టీడీపీ శ్రేణులకు మంత్రి సవిత పిలుపు.**







**పెనుకొండ, పెన్ సత్తా, జూన్ 11:** సర్ ఎన్నికల కార్యక్రమాన్ని అమలు చేయాల్సిన బాధ్యత అందరి పైనా ఉందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. సర్.. అనేది బాధ్యాయుత మైన కార్యక్రమమని, ఎవ్వరూ నిర్లక్ష్యం చూపొద్దని దిశా నిర్దేశం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో మన రెండేళ్ల నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటీవల నిర్వహించిన వర్చువల్ మహానాడు కార్యక్రమంలో విజయవంతం చేయడంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు కీలక పాత్ర పోషించారన్నారు. తాను స్థానికంగా లేకున్నా, హైబ్రీడ్ మహానాడు విజయంతం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమ నిర్వహణలో నియోజక వర్గం నుంచి గోరంట్ల మండలం మొదట స్థానంలో నిలవగా, పరిగి మండలం ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. 20 ఏళ్ల తరవాత జరుగుతున్న సర్ అనే ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత టీడీపీ కార్యకర్తల పైనా, నాయకుల పైనా ఉందని మంత్రి సవిత స్పష్టం చేశారు. సర్ కార్యక్రమం దేశ భవిష్యత్తుకు కీలకమన్నారు. అర్హులను ఓటర్లుగా చేర్చే బాధ్యత అందరి పైనా ఉందన్నారు. ఓటు అనే ఆయుధం తోనే కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగలిగింది అన్నారు. అవకతవకలకు, అనర్హులు ఆస్కారం లేకుండా టీడీపీ కార్యకర్తలందరూ బాధ్యతాయుతంగా పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు.

ఆ పొరపాటు జరగనివ్వొద్దు...పెనుకొండ మున్సిపాల్టీ అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు తీసుకొచ్చానని మంత్రి సవిత తెలిపారు. మున్సిపాల్టీలో కూటమికి సరైన మెజార్టీ లేకపోవడంతో, వైసీపీ కౌన్సెలర్లతో ఆడిందే ఆటగా మారిందన్నారు. తాను తీసుకొచ్చిన నిధులతో పనులు చేసే అవకాశం లేకుండా పోయిందన్నారు. చివరికి ప్రత్యేక జీవో తీసుకొచ్చి తాను తీసుకొచ్చిన నిధులతో పనులు చేస్తానని హెచ్చరించడంతో వైసీపీ కౌన్సెలర్లు దారికొచ్చారన్నారు. పెనుకొండ మున్సిపాల్టీలో కూటమి ప్రభుత్వం కౌన్సెలర్ల మెజార్టీ ఉంటే ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితులు ఉండేవి కావన్నారు. రెండు చోట్ల ఓట్లు ఉండే ఓటర్లను గుర్తించి, వైసీపీ గత ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిందని మంత్రి సవిత మండి పడ్డారు. ఇటువంటి అభివృద్ధి ఘాతుక చర్యలకు పాల్పడకుండా ఉండేలా, అనర్హులను మాత్రమే ఓటర్లు చేర్చే బాధ్యత కూటమి నాయకులు, కార్యకర్తలపై ఉందని మంత్రి సవిత దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, పెనుకొండ నియోజక వర్గానికి చెందిన వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవస్థాన పంచ గ్రామాల ప్రజలకు ముఖ్య సూచనలు

**సింహాచలం, పెన్ సత్తా, జూన్ 11:** చిరకాలముగా దేవస్థానం భూముల్లో ఇల్లు కట్టుకొని నివసిస్తున్న గృహములకు మరమ్మతుల అనుమతుల పై మార్గదర్శకాలను సూచించింది. పాత ఇళ్లకు అవసర మైన స్వల్ప మరమ్మతులు (మైనర్ రిపేర్లు) నిర్వహించు కోవడానికి మాత్రమే దేవస్థానం అనుమతులు మంజూరు చేస్తుంది. ఇంటి నిర్మాణ స్వరూపాన్ని మార్చే విధమైన ఎటువంటి మాడిఫికేషన్లు, విస్తరణలు లేదా కొత్త నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబడవు.

2 దరఖాస్తుల స్వీకరణ, స్వల్ప మరమ్మతులు చేపట్టాలనుకునే వారు దేవస్థానం ఏర్పాటు చేసిన ల్యాండ్ గ్రీవెన్స్ సెల్ లో దరఖాస్తు చేసుకోవాలి. గ్రీవెన్స్ సెల్ దేవస్థానం టీటీడీ సత్రంలో పనిచేస్తుంది. దరఖాస్తులు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు స్వీకరించబడతాయి. 3. దరఖాస్తుతో జతపరచవలసిన పత్రాలు; పూర్తి చేసిన దరఖాస్తు ఫారం, దేవస్థానం అందజేసే హామీ పత్రం (అండర్‌టేకింగ్), ఇంటి ప్రస్తుత పరిస్థితిని చూపించే ఫోటోలు,

హౌస్ ట్యాక్స్ రసీదులు, కరెంట్ బిల్లు లు, ఆధార్ కార్డు జిరాక్స్. 4. పరిశీలన ప్రక్రియ: దరఖాస్తు అందిన తర్వాత సుమారు 7 నుండి 10 రోజుల లోపు దేవస్థానం టెక్నికల్ టీం, నాన్-టెక్నికల్ టీం, ప్రత్యేక కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహిస్తారు. దరఖాస్తులో పొందుపరిచిన వివరాలు, వాస్తవ పరిస్థితులను పరిశీలించిన అనంతరం మాత్రమే అనుమతి లేదా తిరస్కరణ పై నిర్ణయం తీసుకోబడుతుంది. 5. అనుమతుల ఉల్లంఘన పై చర్యలు; దేవస్థానం మంజూరు చేసిన అనుమతులకు విరుద్ధంగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదు. మైనర్ రిపేర్ల పేరుతో కొత్త నిర్మాణాలు, అదనపు గదులు, అంతస్తులు లేదా ఇతర శాశ్వత నిర్మాణాలు చేపట్టినట్లయితే వాటిని చట్టపర మైన చర్యల అనంతరం వెంటనే తొలగిస్తారు. ఇటువంటి అక్రమ నిర్మాణాలను దేవస్థానం ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా తొలగించబడుతుంది.

6. ప్రజలకు విజ్ఞప్తి: దేవస్థాన భూముల పరి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. పంచ గ్రామాల ప్రజలు నిబంధనలను పాటిస్తూ దేవస్థానానికి సహకరించాలి. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు లేదా భూ వినియోగ మార్పులకు పాల్పడకుండా జాగ్రత్త వహించాలి అని వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఒక ప్రకటన ద్వారా వివరాలు తెలిపారు.



# పంట రకం ప్రకారము రైతులకు అవసర మైన ఎరువులు





**మునగపాక, పెన్ సత్తా, జూన్ 11:** మునగపాక ప్రాథమిక సహకార సంఘం ( పిఏసిఎస్) యూరియా పంపిణీ పై క్షేత్ర పరిశీలన, అనకాపల్లి జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు కె. ధనలక్ష్మి మాట్లాడుతూ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ సాగు చేస్తున్న ప్రతి రైతుకి ఎరువులు అందాలని ఉద్దేశంతో ఈ సంవత్సరము నుండి ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా ఏరువులను అందించడం జరుగుతుందన్నారు.

రైతు సాగు చేస్తున్న భూమి విస్తీర్ణం, పంట రకం ప్రకారము రైతులకు అవసర మైన ఎరువులను, మూడు విడతలుగా అందించడం జరుగుతుందన్నారు.

దీనికి గాను ముందుగా రైతు సేవ కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద కిందటి సంవత్సరం పంట నమోదు చేసిన రైతుల జాబితా ప్రకారము ఇవ్వడం జరుగును. అయితే కిందటి సంవత్సరం పంట నమోదు చేసిన రైతులు భూమి వివరాలు, పంట వివరాలు, రైతు వివరాలు ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే తక్షణమే ఈ మూడు రోజుల్లో రైతు సేవా కేంద్ర గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకుల వద్ద మార్పులు చేర్పులు చేయించు కోవాలి. దీనికిగాను ప్రతి రెవిన్యూ గ్రామంలో ఉన్న రైతులు ఈ విషయాన్ని గమనించి రైతు సేవ కేంద్రం సిబ్బందికి సహకరించవలసిందిగా రైతులకు సూచనలు చేయడం జరిగింది. ఇప్పుడు పంట నమోదు డేటా సవరించుకున్నట్లయితే భవిష్యత్తులో సాగు చేస్తున్న ప్రతి రైతులకి కూడా ఎరువులు ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి రైతులు కూడా హాజరయ్యి ఏదైనా సవరణలుఉంటే తెలియజేస్తారని కోరుతున్నాను. ఈ అవకాశాన్ని అందరు రైతులు ,కౌలురైతులు వినియోగించు కోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జోష్న, ఆత్మ ఏటీఎం పీ. రామకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు లలిత, పిఏసిఎస్, సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష ఉద్యోగాల హామీ ఏమైంది సీఎం రేవంత్?

- ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి: ఏఐవైఎఫ్
- ఎల్బీనగర్ లో నిరసన ధర్నా




**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, పెన్ సత్తా, జూన్ 11:** రాష్ట్రంలో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీ ఏమైందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. వివిధ శాఖల్లో భారీ సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించింది. ఉద్యోగ ఖాళీలపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేసి, శాశ్వత నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేసింది. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు గురువారం రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి. శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలోనూ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఆ దిశగా ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించడం లేదన్నారు. ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగ యువతలో నిరాశ పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగం కూడా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని పేర్కొన్న ఆయన, ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, నిధుల కొరతతో ప్రభుత్వ పాఠశాలలు ఇబ్బందులు పడుతుండగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. 27 వేలకుపైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను 4 వేల సమీకృత పాఠశాలలుగా మార్చే ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల విద్యార్థుల విద్యపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల కింద సుమారు రూ. 8 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీకి బదులుగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం యువత భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీల భర్తీ, విద్యార్థుల సమస్యల పరిష్కారంపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కంటే శివకుమార్, మధుకర్, జెట్టి శ్రీనివాస్, త్రినయ్, కార్తీక్, అర్జున్, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు.....



**కుత్బుల్లాపూర్ పెన్ సత్తా, జూన్ 11:** కుత్బుల్లాపూర్ టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ,నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు సుధీర్ రెడ్డి,రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ ,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం ,రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ,రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ అజయ్ రాజు ,జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు నియోజకవర్గ ముఖ్య నాయకులు,డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్జీకే చిరు వ్యాపారులకు అండగా ఉంటాం: కొలాన్ హన్మంత్ రెడ్డి....



**కుత్బుల్లాపూం పెన్ సత్తా, జూన్ 11:** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) సముదాయంలో గత 18 సంవత్సరాలుగా జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల షాపులను తొలగించవద్దని కోరుతూ ఆర్జీకే నాయకులు, వ్యాపారులు గురువారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలాన్ హన్మంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ, ఆర్జీకే సముదాయంలో సుమారు 1,779 కుటుంబాలు,దాదాపు 7 వేల మంది జనాభా నివసిస్తున్నప్పటికీ స్థానికంగా షాపింగ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ప్రజలు నిత్యావసర వస్తువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద లబ్ధిదారుల కుటుంబాలు చిన్నచిన్న (డబ్బులు) షాపులు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు.
అయితే ఇటీవల జీసీఎంసీ అధికారులు షాపులను తొలగించాలని హెచ్చరించడం వల్ల వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా షాపులను తొలగించవద్దని, తమ జీవనాధారాన్ని కాపాడాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన కొలాన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ చిరు వ్యాపారుల షాపులను తొలగించడం సరికాదన్నారు. గతంలో హౌసింగ్ బోర్డు, జీహెచ్ఎంసీ అధికారులతో చర్చించి షాపులను తొలగించకుండా ప్రహరీ గోడ నిర్మించేలా చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఆర్జీకేలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు కబ్జాదారులు కాదని, స్థానిక లబ్ధిదారులేనని పేర్కొన్నారు. అసలైన భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, నిరుపేద చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులకు సూచించారు. ఒకవేళ షాపుల తొలగింపునకు ప్రయత్నిస్తే సహించేది లేదని, చిరు వ్యాపారుల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గణేష్, ఆర్జీకే నాయకులు లక్ష్మణ్ రావ్, యువరాజ్, శ్రీనివాస్ రెడ్డి, చిరు వ్యాపారులు వెంకటేష్, నాగభూషణం, మహేష్, శ్రీనివాస్,కోటేశ్వరరావు, జయమ్మ,శ్రీశైలం,చంద్రశేఖర్, పీవీఆర్, సత్యనారాయణ, అప్పారావు,మొయిన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి...



**నర్సంపేట పెన్ సత్తా, జూన్ 11:** :దుగ్గొండి మండలం,మర్రిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రోజా రాణి,మాధవి గార్లు గ్రామ సర్పంచ్ డ్యాగం సుజాత సుధాకర్ తో కలసి 2 రోజులు గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.అలాగే మర్రికుంట చెరువు దగ్గర ఉపాధి హామీ పనికి వెళ్లిన గ్రామస్తుల దగ్గర బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్పించాలని,అలాగే ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉదయం మధ్యాహ్న భోజనం,నోట్ బుక్స్,రెండు జతల దుస్తులు,రాగి జావను విద్యార్థులకు ఉచితంగా అందించడం జరుగుతుంది.కాబట్టి గ్రామస్తులు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బోయిని రంజిత్,వార్డు సభ్యులు డ్యాగం రాణి,ఎరుకల పద్మ,కుక్కముడి రాజేందర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్-లైన్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి..

సేవా హామీ చట్టం గడువు దాటిన కేసులను వెంటనే పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి..



**రంగారెడ్డి జిల్లా, పెన్ సత్తా, జూన్ 11:** ఎఫ్-లైన్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, సేవా హామీ చట్టం (ఎస్ఎల్ఏ) గడువును దాటిన అన్ని దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సహాయ సంచాలకులు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ (ఏడీ, ఎస్ఎల్ఆర్) ఆధ్వర్యంలో మండల సర్వేయర్లు, డీఐఓఎస్‌లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మండలాల వారీగా ఎఫ్-లైన్ దరఖాస్తుల స్థితిని సమీక్షించిన అదనపు కలెక్టర్, ముఖ్యంగా సేవా హామీ చట్టం గడువును దాటిన కేటగిరీ-బి దరఖాస్తులపై ఆరా తీశారు. తదుపరి సమీక్ష సమావేశం నాటికి అన్ని పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఫిర్యాదులు లేదా ఆరోపణలకు తావు లేకుండా పారదర్శకంగా పని చేయాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో వేగం, నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ సేవలు సకాలంలో ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సహాయ సంచాలకులు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాంరెడ్డి, మండల సర్వేయర్లు, డీఐఓఎస్‌లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి పీహెచ్‌సీపై డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ..

- రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి: డా. స్వర్ణకుమారి..




**రంగారెడ్డి జిల్లా, పెన్ సత్తా, జూన్ 11:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మైలార్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డీఎంహెచ్‌వో) డా. స్వర్ణకుమారి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలు, రోగులకు అందుతున్న వైద్య సేవల తీరును ఆమె పరిశీలించారు. సందర్శన సందర్భంగా ఓపీ సేవలు, గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు, శిశు సంక్షేమ కార్యక్రమాలు, సంపూర్ణ టీకాకరణ, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు, అంటువ్యాధుల నియంత్రణ చర్యలు, ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) స్క్రీనింగ్, ఔషధాల నిల్వలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. మాతా-శిశు ఆరోగ్య సూచికల మెరుగుదల, వంద శాతం టీకాకరణ, అధిక ప్రమాద గర్భిణీల గుర్తింపు, క్షయవ్యాధి నియంత్రణ, రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల విజయవంతమైన అమలుకు ప్రతి సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని డా. స్వర్ణకుమారి పిలుపునిచ్చారు.

## మద్యం మత్తులో నిండు ప్రాణాన్ని బలిగొన్న నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.

**వరంగల్ సిటీ బ్యూరో. పెన్ సత్తా, జూన్ 11:** లేబర్ కాలనీలో ఢీకొట్టి పారిపోయిన ఘటనలో శివనగర్ వాసి పసుపునూతి ఓం ప్రకాష్ అరెస్ట్.
ప్రమాద సమయంలో నిందితుడు తీవ్ర మద్యం మత్తులో ఉన్నట్లు నిర్ధారించిన వైద్య పరీక్షల నివేదిక.
నిందితుడిపై కఠినమైన భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసిన అజాం జాహి మిల్స్ కాలనీ పోలీసులు.
మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడితే పదేళ్ల వరకు కారాగార శిక్ష తప్పదని పోలీస్ శాఖ తీవ్ర హెచ్చరిక.




నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిఘా ముమ్మరం.. పౌరులు సహకరించాలని విజ్ఞప్తి.

## రూ.3 వేల కోట్లతో ఇబ్రహీంపట్నం రూపురేఖలు మారుస్తాం..



400 మంది లబ్ధిదారులకు రూ.4.46 కోట్ల చెక్కుల పంపిణీ..

గత పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం వెనుకబాటు: ఎమ్మెల్యే మల్‌రెడ్డి..

**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, పెన్ సత్తా, జూన్ 11:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రెండున్నరేళ్లలోనే దాదాపు రూ. 3 వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. గత 15 ఏళ్లలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. పెద్దఅంబర్‌పేటలో గురువారం నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తుర్కయంజాల్ జోన్‌కు చెందిన 153 మంది, పెద్దఅంబర్‌పేట డివిజన్ కు చెందిన 140 మంది, అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి చెందిన 107 మంది లబ్ధిదారులకు కలిపి మొత్తం 400 మందికి రూ. 4.46 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మిగులు నిధులతో ఏర్పడిన తెలంగాణలో పేదలకు చేరాల్సిన సంపదను గత పాలకులు దుర్వినియోగం చేయడం వల్లే రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని విమర్శించారు. అయినప్పటికీ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంత్రులకే ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ దొరకడం కష్టమైందని, ప్రస్తుతం ప్రజల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్‌ను మార్చే ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్న పార్టీలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిపేందుకు భారీ మౌలిక వసతుల కల్పన, రోడ్ల విస్తరణ, తాగునీటి సదుపాయాలు, విద్యా-వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నా

# అభివృద్ధి పథంలో భారత్

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నప్పటికీ, భారత్ అభివృద్ధి పథంలో బలంగా ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వికసిత్ భారత్ అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేయడానికి కేంద్రం, రాష్ట్రాలు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు యువత, మహిళల సాధికారత ఎంతో కీలకమన్న మోదీ, దేశ ప్రగతి ప్రస్థానంలో వారి భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని రాష్ట్రాలకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం దిల్లీలో జరిగింది. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశానికి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు హాజరయ్యారు. నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్, ఇతర సభ్యులు కూడా పాల్గొన్నారు. వికసిత్ భారత్ 2047 విజన్‌లో భాగంగా ప్రతి పౌరుడికి ప్రయోజనం చేకూరేలా సమగ్ర మానవాభివృద్ధిని సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకునే దిశలో కేంద్ర, రాష్ట్రాల సమష్టి బాధ్యత మరింత పెరుగుతుందని తెలిపారు. వృద్ధి, ఎగుమతులకు కొత్త అవకాశాలను సృష్టించేందుకు వీలుగా భారత్ అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసిందని ప్రధాని గుర్తుచేశారు. ఈ ఒప్పందాలు దేశంలోని మీవీజులకు మంచి



అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పోటీతత్వాన్ని పెంచుకుంటూ గ్లోబల్ మార్కెట్లకు సిద్ధం కావడానికి తోడ్పడతాయని వివరించారు. మహిళలు తమ పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసి, భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని ముందుకు నడిపించేలా రాష్ట్రాలు వారి విద్య, నైపుణ్యాభివృద్ధి, భద్రత, సాధికారతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోదీ కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో దేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మనమంతా కలిసి పని చేస్తున్నామని, వికసిత్ భారత్ అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేయడంలో కేంద్రం, రాష్ట్రాల సమష్టి కృషి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో కలిసి పనిచేయడానికి నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదని ఆయన తెలిపారు. ఈ మేరకు ప్రధాని ప్రసంగానికి సంబంధించిన వివరాలను నీతి ఆయోగ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

వికసిత్ భారత్ దార్శనికత దిశగా రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, కలిసి పనిచేయడానికి వీలుగా, సహకారానికి ఒక వేదికగా నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదు. రాష్ట్రాల మధ్య పరస్పర చర్యలకు సహకారం, చర్చలు, పంచుకోవడం మార్గదర్శకంగా ఉండాలి. సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో, భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మేమంతా కలిసి పనిచేస్తున్నాము.

దేశంలో యువత ఒక చారిత్రక అవకాశం అన్న మోదీ, వారిని ఎంతమాత్రం కోల్పోకూడదని అన్నారు. నాణ్యమైన విద్య, డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా భారతీయ యువతకు సరైన వాతావరణాన్ని సృష్టించడం మన ప్రాధాన్యంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ వైపు ప్రయాణంలో సాధికారత సాధించిన యువతే ప్రధాన చోదక శక్తిగా ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మహిళా నేతృత్వంలోని అభివృద్ధే వికసిత్ భారత్ దార్శనికతకు మూలస్తంభం అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. వ్యవసాయం, స్టార్టప్‌లు, సైన్స్, ఇన్నోవేషన్ సహా అన్ని రంగాల్లో నారీ శక్తి తన వంతు కృషి చేస్తోందని ఆయన గుర్తు చేశారు.

# మధ్యవర్తిత్వం నాకు చాలా ఇష్టమైన విషయం

భారత న్యాయవ్యవస్థ మధ్యవర్తిత్వాన్ని కేవలం ఒక ప్రత్యామ్నాయంగానే కాకుండా, ఒక పటిష్టమైన వివాద పరిష్కార యంత్రాంగంగా ప్రోత్సహిస్తోందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మధ్యవర్తిత్వం తనకు చాలా ఇష్టమైన విషయమని పేర్కొన్నారు. అందుకే సుప్రీంకోర్టు లీగల్ సర్వీస్ కమిటీ (ఎస్‌సీఎల్ఎస్‌సీ) శిక్షణ పొందిన మధ్యవర్తులతో ఒక పెద్ద బృందాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. లండన్‌లోని భారత హైకమిషన్ నిర్వహించిన ఒక ప్యానెల్ చర్చ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**'దేశంలోని అందరికీ మధ్యవర్తిత్వం అంటే ఏంటో తెలుసు'**

భారతదేశంలోని ప్రతి పట్టణంలో, ప్రతి వీధిలోని ప్రజలకు మధ్యవర్తిత్వం అంటే ఏమిటో తెలుసని తాను గర్వంగా చెప్పగలనని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. అలాగే భారత్‌లో మధ్యవర్తిత్వం పరిణామ క్రమాన్ని, దాన్ని ప్రోత్సహించడంలో న్యాయవ్యవస్థ పాత్రను వివరించారు. మధ్యవర్తిత్వ చట్టం- 2023 అమల్లోకి రాకముందు న్యాయస్థానాలు మధ్యవర్తిత్వాన్ని ఒక పటిష్టమైన వివాద పరిష్కార యంత్రాంగంగా చురుకుగా ప్రోత్సహించాయని చెప్పారు. 2004లో హైకోర్టు న్యాయమూర్తిగా తన తొలి అనుభవాలను పంచుకున్నారు. ట్రయల్ కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టు స్థాయిలలో మధ్యవర్తిత్వ కేంద్రాలు ఏర్పాటు చేయడాన్ని ఆయన ప్రముఖంగా గుర్తు చేశారు.

మధ్యవర్తిత్వ చట్టం- 2023 అనేది దశాబ్దాలుగా పరిణామం చెందిన చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా సృష్టించిన ఒక వ్యవస్థకు పరాకాష్టగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. ఈ క్రమంలో మధ్యవర్తిత్వ సామర్థ్యాన్ని



పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన న్యాయపరమైన కార్యక్రమాలను ప్రముఖంగా ప్రస్తావించారు. రాష్ట్ర న్యాయ అకాడమీల ద్వారా మధ్యవర్తులకు తప్పనిసరి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, అలాగే పరస్పర అంగీకారంతో కూడిన వివాద పరిష్కార యంత్రాంగాలపై పౌరులకు అవగాహన కల్పించడంలో జాతీయ న్యాయ సేవల అథారిటీ, లోక్ అదాలత్‌ల పాత్రను ఆయన నొక్కి చెప్పారు. ఆర్బిట్రేషన్ కంటే మధ్యవర్తిత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలా అనే ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ రెండు యంత్రాంగాలకు న్యాయవ్యవస్థలో ముఖ్యమైన పాత్ర ఉందన్నారు.

**'మధ్యవర్తిత్వం మంచిది, వేగవంతమైనది'**

"నేను ఆర్బిట్రేషన్‌ను నిరుత్సాహపరచను. దేశాల మధ్య పెరుగుతున్న వాణిజ్య సంబంధాలు అనివార్యంగా వివాదాలను సృష్టిస్తాయి. అయితే మధ్యవర్తిత్వం మంచిది, వేగవంతమైనది. వాణిజ్య సంబంధాలను కాపాడగల సామర్థ్యం ఉన్నందున అన్ని పక్షాలు మొదట మధ్యవర్తిత్వం ద్వారానే విభేదాలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలి. ఆర్బిట్రేషన్‌లో ఒక తీర్పు వెలువడిన వెంటనే తరచుగా తదుపరి వ్యాజ్యానికి నాంది పలుకుతుంది. మధ్యవర్తిత్వంలో ఒకసారి ప్రక్రియ విజయవంతంగా ముగిసిన తర్వాత అది వివాదానికి ముగింపు పలుకుతుంది. మధ్యవర్తిత్వానికి, ఆర్బిట్రేషన్‌కు మధ్య ఉన్న వ్యత్యాసం ఇదే." అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.

**భారత హైకమిషన్‌లో చర్చ**

లండన్‌లోని భారత హైకమిషన్ బుధవారం 'టెక్నాలజీ అండ్ ది ఫ్యూచర్ ఆఫ్ మీడియేషన్' అనే అంశంపై ఒక ఉన్నత స్థాయి ప్యానెల్ చర్చను నిర్వహించింది. ఈ చర్చలో భారత్, యూకేలకు చెందిన ప్రముఖ న్యాయమూర్తులు, న్యాయ రంగ ప్రముఖులు హాజరయ్యారు. ఈ ప్యానెల్ చర్చలో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌తో పాటు యూకే సుప్రీంకోర్టు న్యాయమూర్తి లార్డ్ హ్యాంబ్లెన్ ఆఫ్ కెర్సీ కూడా పాల్గొన్నారు. ఇంగ్లాండ్ అండ్ వేల్స్ బార్ కౌన్సిల్ అధ్యక్షురాలు కిర్స్టీ బ్రిమెలో కేసీ, ఇంగ్లాండ్ అండ్ వేల్స్ లా సొసైటీ ఉపాధ్యక్షుడు బ్రెట్ డిక్సన్ సైతం ఈ చర్చకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లండన్‌లో భారత్ హై కమిషనర్ కుమారన్ పీ ప్రారంభోపన్యాసం చేశారు. సుప్రీంకోర్టు అడ్వకేట్ తన్వి దుబే ఈ చర్చకు మధ్యవర్తిత్వం వహించారు. గతంలోనూ ఓ కార్యక్రమంలో మధ్యవర్తిత్వం గురించి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. మధ్యవర్తిత్వ చట్టం బలహీనతకు సంకేతం కాదని, దాని అత్యున్నత పరిణామమని స్పష్టం చేశారు. కోర్టులు కేవలం విచారణకు మాత్రమే కాకుండా వివాద పరిష్కారాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ కేసులు తగ్గడంలో మధ్యవర్తిత్వం ప్రాముఖ్యతను తెలియజేశారు, సుప్రీంకోర్టు స్థాయిలో మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ఇది యుద్ధాల కాలం కాదు

ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఉద్రిక్తతల పరిష్కారానికి చర్చలు, దౌత్యమే సరైన మార్గమని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పునరుద్ఘాటించారు. 'ఇది యుద్ధాల యుగం కాదు' అని ఆయన స్పష్టం చేశారు. యుద్ధాలు, ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. బల్గేరియా పర్యటనలో భాగంగా ఆ దేశ విదేశాంగ మంత్రి వెలిస్లావా పెట్రోవా-చమోవాతో సమావేశం అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రపంచం అత్యంత అస్థిర, అనిశ్చిత పరిస్థితులను ఎదుర్కొంటోందని ఆయన పేర్కొన్నారు.

ఒకవైపు యుద్ధాలు, మరోవైపు ఆర్థిక భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు, మహమ్మారి ప్రభావాలు, ఉగ్రవాద ముప్పులు ప్రపంచ వ్యవస్థను సవాలు చేస్తున్నాయని తెలిపారు. ప్రపంచ ఆర్థిక భద్రత, సముద్ర వాణిజ్య రక్షణ, గ్లోబల్ సౌత్ ప్రయోజనాలు, ఉగ్రవాద నిర్మూలనపై భారత్ స్పష్టమైన, దృఢమైన వైఖరిని ఆయన వెల్లడించారు.

**అధ్యక్షుడు, నాయకులతో సమావేశం**

ఈ సందర్భంగా బల్గేరియా అధ్యక్షుడు రూమెన్ రాదేవ్?తో సహా పలువురు ఉన్నత నాయకులతో జైశంకర్ సమావేశమయ్యారు?. ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం, వాణిజ్య, పెట్టుబడి అవకాశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. భారత్ ఎల్లప్పుడూ గ్లోబల్ సౌత్ దేశాల సంక్షేమాన్ని కాంక్షిస్తోందని, ఆయా దేశాల ఇబ్బందులను అంతర్జాతీయ వేదికలపై నిరంతరం లేవనెత్తుతుందని చెప్పారు. ఇంధనం, ఆహారం, ఎరువుల సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటం ప్రపంచ దేశాల కనీస బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

"ఈ అంశాలన్నింటిపై భారతదేశానికి స్పష్టమైన వైఖరి ఉంది. ఇది యుద్ధాల యుగం కాదని మేము విశ్వసిస్తున్నాం. వివాదాలు, సంఘర్షణలకు చర్చలు, దౌత్యం మాత్రమే ఏకైక




పరిష్కారం. ఆర్థికపరమైన నష్టాలను తగ్గించాలంటే వాణిజ్య సరఫరా మరింత స్థిరంగా, వైవిధ్యభరితంగా మార్చుకోవాలి. సముద్ర వాణిజ్యానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటం అత్యంత ముఖ్యం."

**మరింత బలోపేతంగా భాగస్వామ్యం**

కాగా భారత్?-బల్గేరియా సంబంధాలపై పూర్తి స్థాయిలో చర్చించినట్లు జైశంకర్ తెలిపారు. ముఖ్యంగా భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) చర్చలు, వ్యూహాత్మక, రక్షణ భాగస్వామ్యం, సమగ్ర మొబిలిటీ సహకార వ్యవస్థ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కొత్త సహకార అవకాశాలను అన్వేషించినట్లు వెల్లడించారు. భారత్-యూరోపియన్ యూనియన్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పలు కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించేందుకు ఇరుదేశాలు అంగీకరించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఉగ్రవాదంపై జైశంకర్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనైనా, ఏ కారణంతోనైనా సమర్థించలేమని చెప్పారు. ఉగ్రవాద నిర్మూలన విషయంలో ప్రపంచ దేశాలన్నీ ఎటువంటి మినహాయింపులు లేకుండా 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంబించాలన్నారు. ఈ విషయంలో భారత్, బల్గేరియా దేశాల మధ్య సంపూర్ణమైన ఒకే రకమైన దృక్పథం ఉందన్నారు.

ఇదిలా ఉండగా బల్గేరియా పర్యటన అనంతరం జైశంకర్ ఫిన్లాండ్‌కు వెళ్లనున్నారు. జూన్ 11న అక్కడ జరిగే 14 కుల్తారంటా చర్చల్లో ఆయన పాల్గొంటారు. ఈ ఏడాది 'పరివర్తనలో ఉన్న ప్రపంచం – ప్రాంతీయ, స్థానిక దృక్పథాలు' అనే అంశంపై ఈ చర్చలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఫిన్లాండ్ విదేశాంగ మంత్రితో పాటు పలువురు ఉన్నత నాయకులతో కూడా ఆయన సమావేశం కానున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**ఇండోనేసియా విదేశాంగ మంత్రితో చర్చలు**


ఇటీవల రక్షణ, భద్రత, సముద్రయానం, వాణిజ్యం, పెట్టుబడులు, ఆరోగ్యం, ఔషధాలు, ఆహార భద్రత, పర్యాటకం, విద్య సాంస్కృతిక సహకారం వంటి అంశాలపై ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనోతో విస్తృతమైన చర్చలు జరపనున్నానని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. గతంలో తాను ఇండోనేసియా అధ్యక్షుడు అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలిసినప్పుడు బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలను మరింత అభివృద్ధి చేయడంపై ఆయన అందించిన మార్గదర్శకత్వాన్ని ఎంతో విలువైనదిగా భావించానని చెప్పారు. ఆ పర్యటనలో ప్రధాని మోదీ, ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో మధ్య చాలా ఫలప్రదమైన చర్చలు జరిగాయని వెల్లడించారు.

## కాంగ్రెస్‌లో టీఎంసీ విలీన వార్తలు పూర్తిగా అవాస్తవం

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు చేపట్టనున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ గురువారం ప్రకటించారు. ఇవి జూన్ నెలాఖరులో ప్రారంభమై, 2-3 నెలల పాటు దేశవ్యాప్తంగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. అలాగే, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కానుందని వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ పత్రాలను తిరస్కరించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇతర పార్టీల ఎంపీలతో రాజీనామా చేయించి బీజేపీలో చేర్చుకోవడం 'సీటు దొంగతనం' లాంటిదని విమర్శించారు. కాంగ్రెస్ కమిటీ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేణుగోపాల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఈ రోజు జరిగిన సమావేశంలో మీనాక్షి నటరాజన్ రాజ్యసభ ఎన్నికల నామినేషన్ అంశంపై కూలంకషంగా చర్చించాం. రాజ్యసభలో మెజారిటీని సాధించడానికి వారు అనుసరిస్తున్న విధానం ఇది. ఇతర పార్టీల ఎంపీలతో రాజీనామా చేయించి, వారిని బీజేపీ ఎంపీలుగా మార్చుకుంటున్నారు. ఇది కేవలం ఓట్ల చోరీ మాత్రమే కాదు, ఏకంగా సీట్ల చోరీ. దీనిపై మేం న్యాయపరంగానూ, రాజకీయంగానూ పోరాడుతాం. అలాగే, దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై, ముఖ్యంగా ఆర్థిక సంక్షోభంపై కూడా మా సమావేశంలో చర్చించాం. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ గ్యాస్ ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు, కానీ ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదు. అలాగే, దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. ఎంఎస్ఎంఈ రంగం పూర్తిగా దెబ్బతింది. యువత తమ భవిష్యత్తు గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు."

మరోవైపు ఝార్ఖండ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాత్రం బీజేపీ కార్పొరేట్ అభ్యర్థి నామినేషన్ పత్రాల్లో ఆయన పేరును సరిగా ప్రస్తావించకపోయినా రిటర్నింగ్? అధికారి ఆమోదించారని కె.సి.వేణుగోపాల్? గుర్తు చేశారు. అంతేకాదు, రెండు కాలమ్‌లు నింపకపోయినా, అది తప్పుల తడకగా ఉన్నా దాన్ని ఆమోదించారని ఆరోపించారు. ఎలాంటి కారణాలు లేకుండానే మధ్యప్రదేశ్‌లో మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఏకపక్షంగా తిరస్కరించారని మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యం ఎంత దయనీయ స్థితిలో ఉందో ఇది చూస్తే అర్థమవుతుందని పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై సమావేశంలో లోతుగా చర్చించామన్నారు.

## ఓటు చోరీ.. ఇప్పుడు సీటు చోరీ



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. దేశాన్ని మోదీ సర్వనాశనం చేశారని చెప్పారు. ఆయన పాలనలో అన్ని వర్గాలకు కష్టాలే మిగులుతున్నాయని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని మోదీ సర్కార్ ఖూనీ చేస్తోందని చెప్పారు. అలాగే, కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షీ నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురైన విషయంపై రాహుల్ స్పందిస్తూ.. "ఓటు చోరీ, సర్కార్ చోరీ తర్వాత బీజేపీ-ఈసీ జుగల్‌బందీ, సీటు చోరీతో పోటీ మొదలుకాకముందే ముగించేసింది. ఇటీవలి రాజ్యసభ ఎన్నికల్లో ఏం జరిగిందో చూడండి. కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ ప్రతి పత్రాన్ని సమర్పించారు. పెండింగ్ కేసులు లేవు. బీజేపీ చేసిన చిన్న అభ్యంతరం ఆధారంగా ఈసీ ఆమె నామినేషన్‌ను రద్దు చేసింది. బీజేపీ మద్దతు ఉన్న స్వతంత్ర అభ్యర్థి పరిమల్ నత్వానీ దరఖాస్తు పత్రంలో తన పేరునే తప్పుగా రాశారు. తప్పనిసరిగా వెల్లడించాల్సిన ఎన్నో వివరాలు ఇవ్వలేదు. వాటన్నింటినీ సరిచేసుకునేందుకు ఈసీ ఆయనకు గడువు పొడిగించింది. ఒకరిని కనీసం విచారణ కూడా లేకుండానే అనర్హురాలిగా ప్రకటించారు. మరొకరికి మాత్రం నిబంధనలు పాటించకపోయినా ప్రోత్సాహం లభించింది. కాంగ్రెస్ నేతలు కలుస్తామని చెప్పినప్పుడు ఈసీ మొదట మమ్మల్ని తప్పించుకునే ప్రయత్నం చేసింది. చివరకు సమావేశం జరిగినప్పుడు, వారు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇలాంటివి ఇంకా ఎక్కువగా కనిపిస్తాయి. ఎందుకంటే బీజేపీకి ఎన్నికల్లో గెలవడం కంటే, ఎన్నికల ప్రక్రియను తమకు అనుకూలంగా మార్చుకోవడం చాలా సులభం" అని అన్నారు.

## 'భారత్, అమెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలు'

భారత రాజకీయ చరిత్రలో వరుసగా ఎన్నికై అత్యధిక కాలం ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నాయకుడిగా రికార్డు సృష్టించిన ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచవ్యాప్తంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? పంపిన అభినందన సందేశానికి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్-అమెరికా మధ్య ఉన్న సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

**ట్రంప్‌నకు మోదీ ధన్యవాదాలు**

సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించిన ప్రధాని మోదీ, ట్రంప్ పంపిన శుభాకాంక్షలకు ధన్యవాదాలు తెలిపారు. భారత్-అమెరికా సంబంధాలు ఇరు దేశాలకు మాత్రమే కాకుండా ప్రపంచ శ్రేయస్సుకు కూడా కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించి, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లేందుకు కలిసి పనిచేయాలని మోదీ ఆకాంక్షించారు.

**ఇథియోపియా ప్రధానికి మోదీ కృతజ్ఞతలు**

ఇథియోపియా ప్రధానమంత్రి అబియ్ అహ్మద్ అలీ పంపిన శుభాకాంక్షలకూ మోదీ స్పందించారు. గత ఏడాది ఇథియోపియాలో జరిగిన సమావేశాన్ని గుర్తు చేసుకుంటూ, రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. భారత్, ఇథియోపియా ప్రజలతో పాటు గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని మోదీ పేర్కొన్నారు. అబియ్ అహ్మద్ అలీ తన సందేశంలో మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, మూడు వరుస ప్రజాస్వామ్య ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొందిన నాయకుడిగా ఆయన ప్రత్యేక స్థానం సంపాదించారని అన్నారు. పేదరిక నిర్మూలన, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల విస్తరణ, భారీ స్థాయి మౌలిక వసతుల అభివృద్ధిలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను కొనియాడారు.

**టిమ్ కుక్ ప్రత్యేక సందేశం**

యాపిల్ సంస్థ సీఈఓ టిమ్? కుక్? కూడా ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. భారత చరిత్రలో ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం కొనసాగుతున్న నాయకుడిగా నిలవడం విశేషమని పేర్కొన్నారు. అలాగే ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధికి మోదీ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రశంసించారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచే కొత్త ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడంలో భారత ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందని టిమ్ కుక్ అభిప్రాయపడ్డారు.

**మాల్దీవుల అధ్యక్షుడి శుభాకాంక్షలు**

మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు కూడా ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మోదీ ఆయనకు ధన్యవాదాలు తెలుపుతూ, భారత్-మాల్దీవుల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ముయిజ్జు తన సందేశంలో పరస్పర గౌరవం, సార్వభౌమ సమానత్వం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా భారత్‌తో సహకారాన్ని మరింత విస్తరించాలని మాల్దీవులు కోరుకుంటున్నట్లు తెలిపారు.

# సంపాదకీయం

## పొగలు చిమ్ముతున్న పీఓకే

పాకిస్తాన్ అధీనంలోని కశ్మీర్ (పీఓకే) వీధులు నేడు రగులుతున్నాయి. మొజఫరాబాద్, రావళకోట్, మీర్‌పూర్ నగరాల్లో దుకాణాలు మూతపడ్డాయి. పారా మిలటరీ బూట్ల అలికిడి వినిపిస్తోంది. నిరసనకారుల రక్తం రోడ్లపై చిందుతోంది. ఇవేవీ అకస్మాత్తుగా జరిగినవి కావు -దశాబ్దాల అణచివేత, నిరంతర ఆర్థిక దోపిడీ, రాజకీయ నిరాదరణ చేసిన గాయాల పరిణామమే ఈ విస్ఫోటం. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) మొదట్లో సబ్సిడీ పిండిమావు కోసం, చౌకగా విద్యుత్తు కోసం గళం విప్పింది. కానీ ఇస్లామాబాద్ దాన్ని చర్చకు నోచుకోని నేరంగా చూసింది. అరెస్టులు, సంచారనిషేధం, కమ్యూనికేషన్ బ్లాక్‌ఔట్, జేఏఏసీపై నిషేధం, దాని నేతలపై కోటి రూపాయల బహుమతి ప్రకటన -ఒక ప్రజా ఉద్యమాన్ని నుజ్జునుజ్జు చేయడానికి పాకిస్తాన్ అన్ని ఆయుధాలూ ప్రయోగించింది. ఫలితం? కనీసం పదకొండు మంది నిరసనకారులు భద్రతా దళాల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. రక్తం మరింత ఆగ్రహాన్ని రగులుస్తుంది. ఆగ్రహం మరింత ప్రతిఘటనకు దారితీస్తుంది. ఇది పాలకులకు అర్థం కాని సత్యం!

జేఏఏసీ లేవనెత్తిన డిమాండ్లు కేవలం రొట్టె- వెలుతురు గురించే కావు; అవి పీఓకే రాజకీయ అస్తిత్వాన్ని తాకే మూలసమస్యలు. 1947నాటి జమ్మూ-కశ్మీర్ శరణార్థులకు కేటాయించిన పన్నెండు శాసనసభ స్థానాల రద్దు జేఏఏసీ ప్రధాన డిమాండ్‌గా ఉంది. ఈ స్థానాలు ముజఫరాబాద్‌లో కాదు, పాకిస్తాన్ ప్రధాన భూభాగంలో ఉంటాయి. వాటి ద్వారా ఇస్లామాబాద్ అనుకూల పార్టీలు పీఓకే ప్రభుత్వాలను తమ చేతుల్లో ఉంచుకుంటాయి. స్థానిక ఓటర్ల ఇష్టాయిష్టాలను పక్కన పెట్టి, బయటి నుండి ప్రభుత్వాలను నడిపించే ఈ వ్యవస్థ పీఓకే ప్రజాస్వామ్య వికాసానికి శతఘ్నిలా మారింది. దీనికితోడు విద్యుత్తు చార్జీల దోపిడీ, జీవనవ్యయ సంక్షోభం, ప్రాంతం యొక్క రాజ్యాంగ హోదా గురించిన నిరంతర అనిశ్చితి.. ఈ మూడూ కలిసి పీఓకే ప్రజల్లో ఇస్లామాబాద్ పట్ల తీవ్రమైన వ్యతిరేకతను పోగు చేశాయి.

జేఏఏసీ అనే చిన్న నిప్పు రాజుకున్నది ఈ వాతావరణంలోనే. పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి ఫైసల్ ముంతాజ్ రాథోర్ "చర్చలకు సిద్ధం" అని నోటితో అంటూనే, చేతులతో అరెస్టులు జరిపించడం, నాయకులపై బహుమతులు ప్రకటించడం చేశారు. ఈ ద్వంద్వ వైఖరిపై పాకిస్తాన్ హ్యూమన్ రైట్స్ కమిషన్ స్వయంగా హెచ్చరించింది -ప్రజా ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్య చట్టబద్ధతను క్రమంగా నాశనం చేస్తుందని. కానీ ఇస్లామాబాద్ ఆ హెచ్చరికను నిర్లక్ష్యం చేసింది.

పీఓకేలో జరుగుతున్నది ఇప్పుడు కేవలం పాకిస్తాన్ అంతర్గత వ్యవహారం మాత్రమే కాదు. అది అంతర్జాతీయ దృష్టిలో పడిన విషయం. బ్రాడ్‌ఫోర్డ్‌లో పాకిస్తాన్ కాన్సులేట్ వెలుపల కాశ్మీరీ డయాస్పోరా నిరసనలు నిర్వహించింది. బ్రిటిష్ పార్లమెంటు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ పర్యవేక్షకులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు. పీఓకేలో అణచివేత కొనసాగిస్తే అది పాకిస్తాన్‌కు గ్లోబల్ రెప్యుటేషన్ డ్యామేజ్‌గా మారుతుందని స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా 'మానవ హక్కుల పరిరక్షకులు'గా తమను తాము చాటుకొంటూ, కశ్మీర్ అంశంపై అంతర్జాతీయ సానుభూతిని కూడగట్టుకుంటున్న పాకిస్తాన్‌కు ఈ పరిస్థితి తీవ్రమైన వైరుధ్యాన్ని సృష్టిస్తోంది. ఒకవైపు భారత్‌పై మానవ హక్కుల ఉల్లంఘన అని ఆరోపిస్తూ, మరోవైపు పీఓకే ప్రజలపై సైనిక బూట్లు మోపడం -ఈ వైఖరిని ప్రపంచం పసిగడుతోంది. ఈ సందర్భంలో భారత్ తన వ్యూహాన్ని సూక్ష్మంగా, బాధ్యతగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

న్యూఢిల్లీ ముందున్న అవకాశాలు మూడు అంశాల్లో ఉన్నాయి. మొదటిది -అంతర్జాతీయ వేదికలపై పీఓకే ప్రజల గళాన్ని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ దృష్టికోణంలో వినిపించడం. దీన్ని ప్రచార సాధనంగా కాదు, ప్రజాస్వామ్యం పట్ల, స్వయంనిర్ణయ హక్కుపట్ల భారత్ కలిగి ఉన్న సూత్రబద్ధ నిబద్ధతగా ప్రదర్శించడం. రెండవది -యూకేలోని కాశ్మీరీ డయాస్పోరాతో సంబంధాలు నెరపడం. పాకిస్తాన్ నిర్వహణపై వారి నిరసనలు భారత్ దీర్ఘకాలిక న్యాయపరమైన వైఖరికి.. అనగా పీఓకే చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భూభాగమని బలాన్ని చేకూరుస్తున్నాయి. మూడవది, అత్యంత కీలకమైనది -నియంత్రణ రేఖవైపు భారత్ పరిపాలన విమర్శలకు తావులేని విధంగా నిర్వహించడం. పీఓకే ప్రజాస్వామ్య లోటుపాటులను ప్రస్తావించే నైతిక అధికారం భారత్‌కు అప్పుడే ఉంటుంది. జమ్మూ-కశ్మీర్ వైపు పాలన, అభివృద్ధి, రాజకీయ భాగస్వామ్యం నిజమైన నమూనాగా నిలబడినప్పుడే.

పీఓకేలో రగులుతున్న అగ్ని భారత్‌కు విజయగర్వంతో వ్యవహరించే వేదిక కాదు; అది చరిత్ర తనవంతు చేస్తున్న పని. ఏ అణచివేతా శాశ్వతంగా నిలబడదు -ముఖ్యంగా ఆర్థిక దుస్థితి, ప్రజాస్వామ్య నిరాదరణ, రాజ్యాంగ అస్థిరత అనే మూడు వాక్యాలు ఒకేసారి పలికినప్పుడు. ఇస్లామాబాద్ ఈ మంటలను ఆర్పాలని ప్రయత్నిస్తే, దానికి బయటి శత్రువు అవసరం అవుతుంది. భారత్‌ను "విదేశీ కుట్ర" అని చిత్రించి, పీఓకే ప్రజల సహేతుకమైన ఆగ్రహాన్ని జాతీయవాద మోసం కింద కప్పిపుచ్చే ఎత్తుగడ. అందుకే భారత్ విజయోత్సాహ ప్రకటనలు చేయడం రాజనీతి కాదు; అది ఇస్లామాబాద్ చేతికి జాతీయవాద అస్త్రాన్ని అందించడమే అవుతుంది. న్యూఢిల్లీ దీర్ఘదృష్టితో వ్యవహరించాలి.

అదే సమయంలో కశ్మీర్ లోయలో శాంతి నెలకొనేలా చూసుకోవడం భారత్ తక్షణ బాధ్యత. పాకిస్తాన్ ప్రజల దృష్టిని మళ్లించేందుకు కశ్మీర్‌లో అశాంతిని రెచ్చగొట్టే ప్రయత్నం చేయవచ్చు. అందుకు అప్రమత్తంగా ఉండాలి. లద్దాఖ్‌లో నిర్మించే ప్రతి ఆసుపత్రి, లోయలో నిర్భయంగా సమావేశమయ్యే ప్రతి పంచాయతీ -ఇవే పాకిస్తాన్‌పై భారత్ ఇచ్చే అతి శక్తివంతమైన సమాధానం. రాజతంత్ర ప్రకటనలకు, ఐక్యరాజ్యసమితి ఉపన్యాసాలకు లేని బలం, మన భూమిలో మన ప్రజలు సంతోషంగా జీవించడంలో ఉంది. పీఓకే ప్రజల ఆకాంక్ష ఏ దిశగా ప్రవహిస్తుందో చరిత్ర నిర్ణయిస్తుంది. ఆ నది తనదారిని తానే వెదుక్కుంటుంది; భారత్ చేయవలసింది నదికి ఆనకట్ట కాదు, తనగట్టును పచ్చగా తీర్చిదిద్దడం!!



## మెప్పుకోసం చేస్తే.. ముప్పు తప్పదు!

జీవితంలో ప్రతి మలుపులో మనం ఒక ఎంపిక చేసుకుంటాం. ఆ ఎంపిక చేసేటప్పుడు మనసులో మెదిలే మొదటి ప్రశ్న ఏమిటి? "ఇది సరైనదేనా?" అని అడుగుతామా.. లేదా "ఇతరులకు నచ్చుతుందా?" అని ఆలోచిస్తామా? ఈ రెండు ప్రశ్నలమధ్య ఉన్న తేడానే మన వ్యక్తిత్వాన్ని నిర్ణయిస్తుంది. ఈ సత్యాన్ని శతాబ్దం క్రితమే గుర్తించారు ప్రపంచ ప్రఖ్యాత రచయిత ఫ్రాంజ్ కాఫ్కా. "ఆమోదయోగ్యమైన దానికంటే.. ఏది సరైనదో దానితోనే నీ ప్రయాణాన్ని మొదలుపెట్టు" అని ఆయన చేసిన పిలుపు నేటికీ అంతరాత్మను తట్టి లేపుతోంది. సమాజం మెచ్చుకోలు కోసం పరుగులు పెట్టే మనిషికి ఈ మాటలు అద్దంలా పనిచేస్తాయి.

**అందరికీ నచ్చడం అంటే...**

రోజువారీ జీవితంలో మనం అడుగడుగునా రాజీ పడుతూనే ఉంటాం. ఆఫీసులో తప్పు జరుగుతున్నా నోరు తెరవం.. పై అధికారి మెచ్చుకోలు కోసం నిజం దాస్తాం.. స్నేహితుడు చేస్తున్నది తప్పే అయినా చూసీచూడనట్లు ఉంటాం. ఇవన్నీ ఒకే తాటిపై ఉన్న ముత్యాలు -అవన్నీ 'ఆమోదయోగ్యత' అనే దారంలో కట్టబడినవే. తాత్కాలికంగా గొడవలు తప్పవచ్చు, ప్రశంసలు దక్కవచ్చు. కానీ ఆ మార్గం అంతరాత్మను తృప్తిపరచదు. లోపల ఎక్కడో ఒక నిశ్శబ్ద అశాంతి మిగిలిపోతుంది.

**అసలైన పరీక్ష ఎప్పుడంటే...**

ఒత్తిడి వచ్చినప్పుడే వ్యక్తిత్వం నిజస్వరూపం చూపిస్తుంది. బంగారాన్ని మూసలో పోసినప్పుడే తెలుస్తుంది అది అసలైనదో కాదో అని. అలాగే మనిషి ధర్మసంకటంలో పడినప్పుడే తెలుస్తుంది అతనిలో విలువలు నిజంగా ఉన్నాయో లేదో అని. నిర్ణయం తీసుకోవడం కష్టంగా అనిపించే సరిగ్గా ఆ క్షణంలోనే మన నిజమైన స్వభావం బయటపడుతుంది. సత్యం వైపు నిలబడటం ఎప్పుడూ కష్టమైన పని. కానీ ఆ కష్టాన్ని స్వీకరించిన వారికే దీర్ఘకాలిక గౌరవం దక్కుతుంది.

**డిజిటల్ యుగంలో కాఫ్కా సందేశం**

'లైకులు', 'వ్యూస్' కోసం విలువలను తాకట్టు పెట్టే కాలంలో జీవిస్తున్నాం నేడు. ఇతరుల మెప్పు కోసం పాకులాడుతూ అసలైన 'మనం' ఎక్కడో మిగిలిపోతున్నాం. సోషల్ మీడియాలో కనిపించే ప్రతి చిన్న విషయంలోనూ ఆమోదం కోసం అర్రులు చాచడం ఇప్పుడు సహజమైపోయింది. ఈ నేపథ్యంలో నిజమైన నాయకుడు మెజారిటీ ఏమనుకుంటోందని కాదు ఆలోచించేది, ఏది సరైనదో అదే చేస్తాడు. ఏ పని చేయబోయినా ఒక్కసారి ఆగి "ఇది నా మనసాక్షికి నచ్చుతుందా?" అని అడుగుతే, లోకం చెప్పే 'సులభమైన దారి' కాదు, మనం నమ్మిన 'సరైన దారి' కనిపిస్తుంది. అదే మనపై మనకు గౌరవాన్ని, సమాజంలో నమ్మకాన్ని సంపాదించి పెడుతుంది.

**ఎవరీ కాఫ్కా?**

1883లో ప్రేగ్‌లో జన్మించిన ఫ్రాంజ్ కాఫ్కా 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన రచయితల్లో ఒకరు. 'ది మెటమార్ఫోసిస్', 'ది ట్రయల్' వంటి కాలజయీ రచనల ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. అధికార యంత్రాంగంలో అన్యాయం, మానవ ఒంటరితనం, మనసు సంఘర్షణ --- ఇవే ఆయన కలం ఆయుధాలు. సమాజపు నిర్మోహమాటమైన నిజాలను ఆయన అక్షరాల్లో బంధించిన తీరు ఆయనను అజరామరుడిని చేసింది. 1924లో కన్నుమూసినా, ఆయన వెలిగించిన ఆలోచనల వెలుతురు నేటికీ ఆరిపోలేదు.

## ఆశలు తక్కువ.. అప్పులు ఎక్కువ!?

వెనిజులా యాక్టింగ్ అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెజ్ గొమెజ్ భారత పర్యటన జూన్ 3నుండి ఐదు రోజులపాటు సాగింది. ప్రధానమంత్రి మోదీతో, కేంద్ర మంత్రులతో అధికారిక భేటీలు జరిగాయి. కానీ పర్యటన నిజమైన స్వరూపాన్ని అర్థం చేసుకోవాలంటే, దాని వెనుకవున్న రాజకీయ సందర్భాన్ని గుర్తించాలి. వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మదురో అమెరికా దళాల చేతిలో అపహరణకు గురై హ్యూస్టన్‌కు తరలివెళ్లిన తర్వాత, రోడ్రిగెజ్ యాక్టింగ్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. అయినప్పటికీ మదురో చట్టపరంగా ఇంకా అధ్యక్షుడే. ఆయన పదవీకాలం 2031 వరకు ఉంది. కాబట్టి రోడ్రిగెజ్‌కు పూర్తి అధికారిక హోదా లేదు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆమె న్యూఢిల్లీ పర్యటనను వాషింగ్టన్ నుంచి ముందే ప్రకటించడం -ఆమె స్వాతంత్ర్యంపై తీవ్రమైన సందేహాలను కలిగిస్తోంది. హ్యూస్టన్ నుండి, మయామి వెనిజులా ప్రవాసుల నుండి ఆమె ఆదేశాలు స్వీకరిస్తున్నారన్న విశ్లేషణ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ ఆమె రాకకు ముందురోజు సాధారణ ఇటినరరీ బ్రీఫింగ్ కాకుండా, సవివరమైన నేపథ్య వివరణ ఇవ్వడానికి పూనుకోవడం గమనార్హం. పర్యటన ముగింపులో సెక్రటరీ రుద్రేంద్ర తండన్ "పెద్ద ప్రకటనలు ఏమీ ఉండవు" అని నేరుగా చెప్పారు. ఈ ఒక్క వాక్యం పర్యటన మొత్తం పరిమితులను సంగ్రహిస్తోంది. రోడ్రిగెజ్ అధికారిక కార్యక్రమానికి సమాంతరంగా పుట్టపర్తివెళ్లి సత్య సాయిబాబా సమాధి వద్ద ప్రార్థనలు చేసారు. ప్రశాంతి నిలయంలో ధ్యానంలో గడిపారు. ఇది ఆమె ఆరవ పుట్టపర్తి యాత్ర. భారత విదేశాంగ శాఖ ఈ విషయాన్ని "వ్యక్తిగత కార్యక్రమం" పేరుతో దాటవేసింది. 2023లో ఉక్రెయిన్ ఉప విదేశాంగ మంత్రి ఎమినే జాపరోవా భారత పర్యటన సందర్భంగానూ పుట్టపర్తికి వెళ్ళారు. అప్పుడూ విదేశాంగ శాఖ అదే సంకోచం చూపింది. బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌ను సగర్వంగా ప్రచారం చేసే భారత్, పుట్టపర్తి, షిర్డీ, తిరుపతివంటి ప్రాంతాలు అంతర్జాతీయ నేతలను ఆకర్షిస్తున్నప్పుడు మాత్రం వెనకడుగు వేయడం ఒక దౌత్య అవకాశాన్ని వృథా చేయడమే. దేశం యొక్క ఆధ్యాత్మిక సాఫ్ట్ పవర్‌ను అంతర్జాతీయ సంబంధాల సాధనంగా మలచుకోవడంలో ఇంకా పరిపక్వత రావాల్సి ఉంది.

భారత్-వెనిజులా సంబంధాల చరిత్ర ఒక విషాద గాథ. హ్యూగో చావెజ్ బొలీవేరియన్ రిపబ్లిక్ స్థాపించి, భారత్‌కు అత్యంత ఉదారంగా వ్యవహరించారు. ఓఎన్‌జీసీ విదేశ్‌కు పీడీవీఎస్ఏ యాజమాన్యంలోని శాన్ క్రిస్టోబాల్ చమురు క్షేత్రంలో నలభై శాతం వాటా ఇచ్చారు. ఆ కాలంలో భారత ఇంధన రంగానికి అది అపూర్వమైన అవకాశం. బయోటెక్నాలజీ, ఐటీ, తక్కువ వ్యయంతో ఇళ్ల నిర్మాణం, ఔషధ పరిశ్రమ, ఇండియన్ రైల్వే కన్‌స్ట్రక్షన్ ఇంటర్నేషనల్ -అన్ని రంగాల్లో భారత్‌కు తలుపులు తెరిచారు. ఇరాక్‌లో సద్దాం హుస్సేన్ కాలంలో ఉన్న సన్నిహిత భాగస్వామ్యం మాదిరిగానే ఆ స్వర్ణయుగం చావెజ్ మరణంతో ముగిసింది. మదురో పదమూడేళ్ల పాలన వెనిజులా ఆర్థిక వ్యవస్థను శిథిలావస్థకు నెట్టింది; ఆ నష్టం ద్వైపాక్షిక సంబంధాలనూ పల్చబరిచింది. రెండు దేశాలూ "అంతా సజావుగా ఉంది" అని నటించాయి కానీ నిజానికి సంబంధం శిథిలమవుతూ వచ్చింది.


ఇరాక్ అనుభవం ఇక్కడ గుర్తుచేసుకోదగిన పాఠం. 1980 నుండి 2003 వరకు పలు యుద్ధాల కారణంగా ఇరాక్‌తో భారత్ సంబంధాలు ఛిన్నాభిన్నమయ్యాయి. శాంతి చిగురించిన చిన్న చిన్న తరుణాల్లో సంబంధాలు పునరుద్ధరించుకోవాలని ప్రయత్నించినా నిలకడైన ఫలితం రాలేదు. వెనిజులా ఇప్పుడు అదే మార్గంలో ఉంది. ఈ నేపథ్యంలో రోడ్రిగెజ్ పర్యటన నుండి భారత్ అత్యంత ఆచరణాత్మకంగా నిర్దిష్ట లక్ష్యాలను ముందుపెట్టుకుంది. వెనిజులాకు ఔషధాలు సరఫరా చేసిన భారతీయ కంపెనీలకు సుమారు 850 మిలియన్ డాలర్లు బకాయి పడింది. ఓఎన్‌జీసీ విదేశ్‌కు పీడీవీఎస్ఏతో జాయింట్ వెంచర్ నుండి మరో 500 మిలియన్ డాలర్లు రావలసి ఉంది. వెనిజులా చమురును స్పాట్ మార్కెట్ ద్వారా కొనుగోలు పెంచడం మూడవ ప్రాధాన్యత. సమావేశాల్లో ఈ అప్పుల విషయంలో తీవ్రమైన ఒత్తిడి నెలకొందని సమాచారం. "తక్షణం చెల్లించాలి" అని భారత ప్రతినిధులు పట్టుబట్టారు. స్నేహం ఉంది, సుహృద్భావం ఉంది -కానీ ఆర్థికంగా అతలాకుతలమైన, రాజకీయంగా అమెరికా పర్యవేక్షణలో ఉన్న ఒక యాక్టింగ్ ప్రభుత్వం ఈ బాధ్యతలు నెరవేర్చగలదా అన్నది యక్ష ప్రశ్నే!



వెనిజులా యాక్టింగ్ అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెజ్ న్యూఢిల్లీ పర్యటన అధికారికంగా ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ పేరుతో జరిగినా, పెద్ద ఒప్పందాలు కుదరలేదు. కీలక బకాయిలు చెల్లించే హామీలు రాలేదు. మదురో అపహరణ తర్వాత అమెరికా పర్యవేక్షణలో పాలన సాగిస్తున్న రోడ్రిగెజ్ స్వాతంత్ర్యంపైనే సందేహాలు నెలకొన్నాయి. ఆమె పర్యటనను కరాకస్ కాదు, వాషింగ్టన్ ప్రకటించింది. భారతీయ కంపెనీలకు రావలసిన 850 మిలియన్ డాలర్ల ఔషధ బకాయిలు, ఓఎన్‌జీసీ విదేశ్‌కు చెల్లించాల్సిన 500 మిలియన్ డాలర్లు.. ఈ అప్పుల భారం సంబంధాలపై నీడగా కమ్ముకొని ఉంది. చావెజ్ కాలంలో వెలిగిన భారత్-వెనిజులా మైత్రి, మదురో పాలనలో శిథిలమైన నేపథ్యంలో, స్నేహం మాత్రమే సరిపోదు. వాస్తవిక ఫలితాలే ఈ సంబంధానికి కొత్త ఊపిరి పోయగలవు.

భారత్-వెనిజులా సంబంధాలు ఇప్పుడు ఒక సంధిదశలో ఉన్నాయి. చావెజ్‌నాటి సువర్ణాధ్యాయం తిరిగివస్తుందని ఆశించడం వాస్తవ విరుద్ధం. మదురో రాజకీయ భవిష్యత్తు అనిశ్చితంగా ఉంది; రోడ్రిగెజ్ పాలన ఎంతకాలం, ఏ స్వాతంత్ర్యంతో కొనసాగుతుందో అంచనా వేయలేని స్థితి ఉంది. వాషింగ్టన్ నీడలో నడుస్తున్న కరాకస్‌తో వ్యూహాత్మక దీర్ఘకాలిక భాగస్వామ్యం నెలకొల్పడం ఈ దశలో సాధ్యం కాదు. అయినప్పటికీ సంబంధాన్ని పూర్తిగా విరమించుకోవడం కూడా తెలివైన వ్యూహం కాదు. వెనిజులా భవిష్యత్తులో రాజకీయ స్థిరత్వం వచ్చినప్పుడు, చమురు సంపద పుష్కలంగా ఉన్న ఆ దేశంతో సంబంధాలు తిరిగి పునరుద్ధరించుకోవడానికి ఒక పునాది సజీవంగా ఉండాలి.

తండన్ "స్నేహపూర్వక ప్రభుత్వంతో పని చేస్తున్నాం, భాగస్వామ్యానికి సిద్ధంగా ఉన్నాం" అని చెప్పారు. ఆ స్నేహాన్ని కాపాడుకుంటూనే, చేతికి అందే ఆచరణాత్మక లక్ష్యాలపై దృష్టి నిలపడమే భారత్ నేటి కర్తవ్యం. బకాయిల వసూలు, చమురు కొనుగోళ్లలో పారదర్శకత, ఔషధ సరఫరా ఒప్పందాల పునరుద్ధరణ -ఇవే ఇప్పుడు సాధించగలిగే వాస్తవిక లక్ష్యాలు. పెద్ద ప్రకటనలు లేకపోవడం వైఫల్యం కాదు; పరిస్థితికి తగిన వ్యూహాత్మక వాస్తవికత. లాటిన్ అమెరికాలో భారత్ ప్రభావాన్ని విస్తరించాలంటే, వెనిజులావంటి సంక్షోభ దేశాల్లో కూడా సంబంధాల దారం తెగనీయకుండా చూసుకోవడం అవసరం. అదే సమయంలో అమెరికా నిర్దేశించిన ప్రభుత్వంతో వ్యవహరిస్తున్నామని తెలిసి కూడా అతిగా నమ్మకం పెట్టుకోకుండా అప్రమత్తంగా ఉండటం భారత దౌత్యానికి తప్పనిసరి. చావెజ్‌నాటి స్వర్ణయుగం స్మృతిలో ఉంచుకుంటూ, ముందున్న వాస్తవాన్ని స్పష్టమైన కళ్లతో చూడడమే -నేటి భారత్ వ్యూహానికి సరైన దిక్సూచి!! ■



ఒక్కసారి విజయం సాధించినంత మాత్రాన జీవితంలో మిగతావన్నీ సులభంగా వస్తాయని భావించడం భ్రమ. విజయం మనకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. కానీ అదే అహంకారంగా మారితే.. వాస్తవాలు కనిపించవు. గెలుపు శాశ్వతమన్న ప్రమాదకర స్థితికి వెళ్లిపోతాం. కానీ -నిన్న నిన్ను గెలిపించిన వ్యూహమే రేపు ఓడించవచ్చు. విజయం కళ్లకు కట్టిన గంతలా మారినప్పుడు, తప్పులు కనిపించవు, హెచ్చరికలు వినిపించవు, మార్పు అవసరం అనిపించదు. అప్పుడే వైఫల్యం నిశ్శబ్దంగా దగ్గరకు వస్తుంది. అందుకే విజేతలు సాధించిన తర్వాత మరింత వినయంగా, మరింత జాగ్రత్తగా ఉంటారు.

మహాదేవ

**వింతల్లో వింతలు**

### వారెవా..



దక్షిణ కొరియాలోని షిన్‌సేగే సెంట్రమ్ సిటీ షాపింగ్ సెంటర్ ప్రపంచంలోనే అతిపెద్దది. 29.39 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 16 అంతస్తులలో దాదాపు 700 దుకాణాలు వెలిసాయి. షాపింగ్ చేయడానికి మాత్రమే కాదు.. ఐస్ స్కేటింగ్ రింగ్, గోల్ఫ్ కోర్స్, స్పా, సినిమా హాళ్లు, ఫైన్ డైనింగ్ రెస్టారెంట్లు అన్నీ ఒకేచోట! ఒక్క రోజులో మొత్తం చుట్టాలంటే మన శక్తి చాలదు. ఒక్కో అంతస్తు పరిశీలనగా చూడటానికే గంటలు పట్టొచ్చు. షాపింగ్ చేయడం కాదు, ఒక పూర్తి జీవన అనుభవం. అదే దీని ప్రత్యేకత!!

# ముక్కోణపు సిరీస్.. భారత్-ఎపై అఫ్ఘాన్-ఎ విజయం



ముక్కోణపు సిరీస్‌లో భాగంగా భారత్-ఎతో జరిగిన వన్డే మ్యాచ్‌లో అఫ్గానిస్థాన్-ఎ జట్టు గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్-ఎ నిర్ణీత 49 ఓవర్లలో(వర్షం కారణంగా కుదింపు) 349/9 పరుగులు చేసింది. వర్షం కారణంగా అఫ్గాన్-ఎ ఇన్నింగ్స్‌ను 38 ఓవర్లకు కుదించి.. టార్గెట్‌ను 294గా నిర్ణయించారు. ఛేదనలో అఫ్గాన్-ఎ 25.5 ఓవర్లకు 177/2 పరుగులు చేసింది. వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోవడంతో డీఎల్ఎస్ విధానం ప్రకారం 4 పరుగుల తేడాతో అఫ్గాన్-ఎ విజయం సాధించింది. ఇమ్రాన్ 75లి, బహీర్ షా 51లి, హసన్ 34 రన్స్ చేశారు. భారత-ఎ బౌలర్లలో అర్షద్ ఖాన్, అనుకుల్ రాయ్ చెరో వికెట్ తీశారు.అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ఇండియా 49 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. ప్రభ్ సిమ్రాన్ సింగ్ (84), రుతురాజ్ గైక్వాడ్ (66), తిలక్ వర్మ (66) హాఫ్ సెంచరీలు సాధించారు. వైభవ్ సూర్యవంశీ 44 రన్స్ చేశాడు. అఫ్గాన్ బౌలర్లలో అబ్దుల్లా 5, సాఫి 3, ఇమ్రాన్ ఒక వికెట్ తీశారు.

# బోణీ కొట్టిన మెక్సికో.. దక్షిణాఫ్రికాపై విజయం



కోట్లాది మంది ఎప్పటి నుంచో ఎదురుచూస్తోన్న సాకర్ సంరంభం ప్రారంభమైంది. మెక్సికో సిటీ స్టేడియంలో జరిగిన ఫిఫా ప్రపంచకప్ ప్రారంభ మ్యాచ్‌లో ఆతిథ్య మెక్సికో జట్టు ఘనంగా బోణీ కొట్టింది. గ్రూప్-ఎలో జరిగిన మ్యాచ్‌లో 2-0 తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన మెక్సికో జట్టు.. మ్యాచ్ ప్రారంభమైన 9వ నిమిషానికే గోల్ సాధించింది. సౌదీ లీగ్‌లో టాప్ స్కోరర్‌గా ఉన్న జులియన్ క్వినోన్స్ అదే ఫామ్‌లో తొలిగోల్ చేసి ఆ దేశాన్ని ఆనందంలో ముంచెత్తాడు. ఇక రెండో అర్ధభాగంలో రావుల్ జిమినెజ్ మరో గోల్ కొట్టి మెక్సికోను మరింత ఆధిక్యంలో తీసుకెళ్లాడు. ఇక ఈ మ్యాచ్‌లో రెఫరీ ముగ్గురు ఆటగాళ్లకు రెడ్ కార్డులు ఇవ్వడం గమనార్హం. వీరిలో ఇద్దరు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు ఉండగా, ఒకరు మెక్సికన్ ప్లేయర్. దీంతో 9 మందితోనే దక్షిణాఫ్రికా మ్యాచ్ ఆడింది.



# అమ్మాయ్.. అదిగో ఇంకో కప్పు

**నేటి నుంచే మహిళల టీ20 ప్రపంచకప్**

**భారత జట్టుపై భారీ అంచనాలు**

**తొలి పోరులో ఇంగ్లాండ్ ఐ శ్రీలంక**

**రాత్రి 11 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో**

మహిళల క్రికెట్లో భారత్ ఎంత మెరుగుపడుతున్నా సరే.. ప్రపంచకప్ వస్తోందంటే మన జట్టును ఫేవరెట్లలో ఒకటిగా పరిగణించడానికి సందేహమే! గత ఏడాది వన్డే ప్రపంచకప్‌లో కూడా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా లాంటి మేటి జట్లను దాటి భారత్ టైటిల్ గెలుస్తుందని నమ్మినవాళ్లు తక్కువమందే. కానీ సొంతగడ్డపై హర్మన్‌ప్రీత్ బృందం అద్భుతమే చేసింది. అసాధారణ ప్రదర్శనతో వన్డేల్లో ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. దీంతో ఇప్పుడు పొట్టి కప్పులో భారత అమ్మాయిలపై భారీ అంచనాలే నెలకొన్నాయి. టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా బరిలోకి దిగుతున్న ఉమెన్ ఇన్ బ్లూ.. సమష్టిగా సత్తా చాటితే మరో ప్రపంచకప్‌ను సొంతం చేసుకోవడం కష్టమేమీ కాదు. ఇంగ్లాండ్ వేదికగా శుక్రవారమే పొట్టి కప్పు శ్రీకారం చుట్టుకుంటోంది.

ఓవైపు అమెరికాలో ఫుట్‌బాల్ ప్రపంచకప్ సంబరం ఆరంభం కాగా.. క్రీడాభిమానులకు రెట్టింపు వినోదాన్నివ్వడానికి తర్వాతి రోజే ఇంగ్లాండ్‌లో మహిళల టీ20 ప్రపంచకప్ మొదలు కాబోతోంది. పన్నెండు జట్లు తలపడుతున్న ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో తొలి రోజు ఆతిథ్య ఇంగ్లాండ్‌ను శ్రీలంక ఢీకొనబోతోంది. నాట్‌సీవర్ బ్రంట్ సారథ్యంలో ఫేవరెట్లలో ఒకటిగా బరిలోకి దిగుతున్న ఇంగ్లిష్ జట్టును దాని సొంతగడ్డపై నిలువరించడం.. చమరి ఆటపట్టు నేతృత్వంలోని శ్రీలంకకు సవాలే. భారత్ ఆదివారం తన తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను ఢీకొంటుంది.

సెమీస్ చేరాలంటే?: కప్పు గెలవడం కంటే ముందు హర్మన్‌ప్రీత్ సేన సహా ప్రతి జట్టు లక్ష్యం సెమీస్ చేరడం. భారత్ కొంచెం కఠినమైన గ్రూప్‌లోనే ఉంది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాల్లో ఒక జట్టును వెనక్కి నెట్టి సెమీస్ చేరడం అంత తేలిక కాదు. ఇదే గ్రూప్‌లో ఉన్న పాకిస్థాన్‌ను భారత్ ఓడించగలదు. బంగ్లాదేశ్, నెదర్లాండ్స్‌లపై నెగ్గడమూ కష్టం కాదు. కానీ ఆసీస్, సఫారీ జట్లలో ఒకదాన్ని ఓడిస్తేనే భారత్ ముందంజ వేయడానికి అవకాశముంటుంది. ఈ రెండు జట్లపై

నిరుడు వన్డే ప్రపంచకప్ సెమీస్, ఫైనల్స్‌లో నెగ్గడం భారత్‌లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేదే. కొన్ని నెలల కిందట హర్మన్‌ప్రీత్ సేన.. ఆస్ట్రేలియాను దాని సొంతగడ్డపై టీ20 సిరీస్‌లో ఓడించడం విశేషం. కానీ దక్షిణాఫ్రికా పర్యటనలో మాత్రం చేదు అనుభవం ఎదురైంది. ఇంగ్లాండ్ పిచ్‌లపై ఈ రెండు జట్లతో తలపడి గెలవడం తేలికైన విషయం కాదు. కానీ ఛాంపియన్ అవ్వాలంటే, అంతకంటే ముందు సెమీస్ చేరాలంటే ఈ సవాళ్లను దాటాల్సిందే.




# మృణాల్ గెలుస్తుంటే.. జాన్వీ ఎందుకు ట్రోల్ అవుతోంది?





ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో హీరోయిన్ల కెరీర్‌లను పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన ట్రెండ్ కనిపిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్‌కు చెందిన ఇద్దరు ప్రముఖ నటీమణులు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కెరీర్‌లలో చోటుచేసుకుంటున్న పరిణామాలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. ఒకవైపు మృణాల్ ఠాకూర్ తెలుగు ప్రేక్షకుల నుంచి నటిగా ప్రశంసలు అందుకుంటూ కథకు ప్రాధాన్యత ఉన్న పాత్రలతో ముందుకు వెళ్తుంటే, బాలీవుడ్‌లో మాత్రం కమర్షియల్, గ్లామర్ ఓరియెంటెడ్ సినిమాల్లో ఎక్కువగా కనిపిస్తున్నారని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సీతారామం, హాయ్ నాన్న, డెకాయిట్ వంటి సినిమాల్లో ఆమెకు యాక్టింగ్ కు స్కోప్ ఉన్న పాత్రలు దక్కగా, హిందీలో ఇటీవల చేసిన కొన్ని సినిమాలు మాత్రం మాస్ కమర్షియల్ ఫార్మాట్‌కే పరిమితమయ్యాయని అంటున్నారు. మరోవైపు జాన్వీ కపూర్ పరిస్థితి దీనికి పూర్తి భిన్నంగా కనిపిస్తోంది. బాలీవుడ్‌లో గుంజన్ సక్సేనా, మిలీ, మిస్టర్ అండ్ మిసెస్ మహి వంటి సినిమాలతో నటిగా తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకున్న జాన్వీ, తెలుగు సినిమాల్లో మాత్రం ఇప్పటివరకు గ్లామర్ ఓరియెంటెడ్ పాత్రలకే పరిమితమవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దేవర తర్వాత పెద్దిలో కూడా ఆమె పాత్రలో నటన కంటే గ్లామర్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని సోషల్ మీడియా వేదికగా ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల పెద్ది రిలీజ్ తర్వాత ఆమె పాత్రపై వచ్చిన డిస్కషన్స్, మహిళా పాత్రల ప్రదర్శనపై తలెత్తిన వివాదాలు ఈ అంశాన్ని మరింత హైలైట్ చేశాయి. పలువురు సినీ అభిమానులు జాన్వీకి కేవలం స్టార్ ఇమేజ్ ఆధారంగా కాకుండా ఎమోషన్స్ కు ప్రాధాన్యత ఉన్న పాత్రలు ఇవ్వాలని అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో మృణాల్‌కు టాలీవుడ్‌లో పెర్ఫార్మెన్స్ రోల్స్, బాలీవుడ్‌లో గ్లామర్ రోల్స్ వస్తున్నాయి, జాన్వీకి మాత్రం బాలీవుడ్‌లో బెటర్ రోల్స్, టాలీవుడ్‌లో గ్లామర్ రోల్స్ దక్కుతున్నాయనే కామెంట్లు వైరల్ అవుతున్నాయి. ప్రేక్షకుల అభిరుచులు మారుతున్న ఈ టైమ్ లో కేవలం అందం, పాటలు, గ్లామర్ మాత్రమే సరిపోవని, బలమైన పాత్రలే హీరోయిన్ల కెరీర్‌ను నిలబెడతాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. మృణాల్, జాన్వీ ఇద్దరిలోనూ నటనకు కావాల్సిన సామర్థ్యం ఉందని, అయితే ఆయా ఇండస్ట్రీలు వారిని ఎలా వినియోగిస్తున్నాయన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. భవిష్యత్తులో ఈ ఇద్దరు హీరోయిన్లు తమకు వచ్చిన ఇమేజ్‌ను దాటి మరింత బలమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com